THE ANDHRA PATRIKA, MADRAS.

6 పేజీలు వెల 1 అణా హోలీ 0-1 2

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 సంపుటం 39 సంచిక 310 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO. గురువారము 12-2-1953

318462

వెస్ట్ ఇండీస్‌లో భారతీయ క్రికెట్ జట్టు. రెండవ టెస్టు ఆట వివరాలు —6 వ పేజీ

పాలేటి ఆనకట్ట మరమ్మతులు ఈ వేసవిలో ప్రారంభ మయ్యే సూచన —4 వ పేజీ

ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో ఇక ఆలస్యం జరగదని అధ్యక్షుని హామీ

పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని ఉపక్రమిస్తూ రాజేన్ బాబు ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11 రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాన్ని ఉపక్రమిస్తూ నూతన ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో ఆలస్యానికి ఆస్కారం వుండబోదనే ఆశ వెల్లడించారు

భారత పార్లమెంటు బడ్జెట్ సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది ఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గడచిన 9 నెలల సంఘటనలూ సమీక్షిస్తూ ఉన్యాసించటంతో కార్యక్రమం ప్రారంభమయింది

భాషాప్రాతిపదికపై రాష్ట్రాల ఏర్పాటు విషయంలో ప్రభుత్వ విధానాన్ని సూచిస్తూ రాష్ట్రపతి ఇల్లా అన్నారు: రాష్ట్రాల నిర్మాణానికి భాష, సంస్కృతి ప్రధానంగా పరిగణించదగిన ప్రజాప్రతిపత్తి, భారతదేశ సమైక్యత, దేశభద్రత, ఆర్థిక, పరిపాలనా విషయక మైన అంశాలు కూడా ముఖ్యంగా పరిగణించదగినవే వీటన్నిటినీ దృష్టిలో వుంచుకొని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ గురించి సమగ్రంగా, ఉద్రేకరహితంగా ఆలోచించారనడానికి హేతువు కనపడదు.

ఒక నూతనరాష్ట్ర నిర్మాణంవంటి మార్పు పదే పదే జరిగినా జాతికి, అందుకు కలతచెందిన అందరికీ కలతా మన్న పరిహారం కావలసివుంటుంది అది లభిస్తుందని నమ్ముతాను

ఆంధ్రప్రభుత్వం విద్యుత్తును వెంటనే రవాణా చేసుకోవలసిందని మద్రాసు ప్రభుత్వంవారిని తొందరపెడ చేస్తున్నారు

లేదా సేకరణవల్ల ఇంతవరకు 63 వేల టన్నులబియ్యము సేకరించబడ్డాయి మొత్తం 2½ లక్షల టన్నులకు ఈ సంవత్సరం సేకరించదలచింది

ప్రస్తుతపు రేషన్ ప్రమాణము సవరించి ప్రభుత్వానికి వారానికి 6 వేల టన్నులబియ్యం కావాలి పట్టణములలోని చౌకధరడిపోలలో మాత్రం బియ్యం సప్లయిచేయుటకూ, పల్లెల్లో బిడుకాణములలో గోధుమలమాగాని, జొన్నలుగాని ఇచ్చుటకు ప్రభుత్వం నిశ్చయించింది

మద్రాసు జంతుశాలకు అస్సాం ఖడ్గమృగం

మద్రాసు జంతు ప్రదర్శనశాలకు అస్సాం ప్రభుత్వమువారు ఒక ఖడ్గమృగమును పంపించగలరని తెలుస్తున్నది

అస్సాం ప్రభుత్వంవారు అమెరికాలోని బిటిష్ ఇర్గ్రలోని జంతుప్రదర్శనశాలకు గూడ మరొక ఖడ్గమృగమును పంపించ గలరట.

పశ్చిమ గోదావరి జిల్లాలో చౌక ధాన్యం డిపోల ఎత్తివేత

రాష్ట్రప్రభుత్వ ఆహారశాఖోద్యోగి ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 11: పశ్చిమ గోదావరిజిల్లాలోని చౌకధర డిపోలన్నీ ఎత్తివేయబడినాయని ఆహారశాఖ ఉద్యోగి ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో అన్నారు. కృష్ణాజిల్లాలో చౌకధరడిపోలను పూర్తిగ ఎత్తివేయబడిన సంగతి ఆంధ్రపత్రిక లోగడనే ప్రకటించియుంది.

అయితే అవసరమున్నచోట అవసరమైనంతకాలము చౌకధరడిపోలను వుంచుటకు జిల్లాకలెక్టర్లకు అధికార మివ్వబడింది

ఆర్థికమంత్రి శ్రీకె సుబ్రహ్మణ్యం ఇవ్వాళ పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ చౌకధర డిపోలలో కొనుగోలు మందమగ వున్నదనూ ధరలను అదుపులో వుంచుటకు 1958 జూలైవరకు చౌకధరడిపోలను వుంచుతామని చెప్పారు జూలై అనంతరము వానిని వుంచే విషయం పునః పరిశీలన చేయగలమని కూడ చెప్పారు

మద్రాసు ప్రభుత్వంవద్ద ప్రస్తుతము 1,58,000 టన్నుల బియ్యం నిల్వ వున్నాయి కేంద్రం ఈ సంవత్సరానికి కేటాయించిన 2½ లక్షల టన్నుల బియ్యము కాకుండా వారాగారము చేసిన 75 వేల టన్నులు తమకు కలిగినట్లయితే, మధ్య ప్రదేశ్ లనుండి 80 వేల టన్నుల బియ్యం చేరింది ఒరిస్సాప్రభుత్వం బియ్యమును వెంటనే రవాణా చేసుకోవలసిందని మద్రాసు ప్రభుత్వంవారిని తొందరపెడ చేస్తున్నారు

లేదా సేకరణవల్ల ఇంతవరకు 63 వేల టన్నులబియ్యము సేకరించబడ్డాయి మొత్తం 2½ లక్షల టన్నులకు ఈ సంవత్సరం సేకరించదలచింది

ప్రస్తుతపు రేషన్ ప్రమాణము సవరించి ప్రభుత్వానికి వారానికి 6 వేల టన్నులబియ్యం కావాలి పట్టణములలోని చౌకధరడిపోలలో మాత్రం బియ్యం సప్లయిచేయుటకూ, పల్లెల్లో బిడుకాణములలో గోధుమలమాగాని, జొన్నలుగాని ఇచ్చుటకు ప్రభుత్వం నిశ్చయించింది

ఢిల్లీ పోలీసు కేంద్రంలోనే చౌర్యం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11: రాజధాని ఢిల్లీనగరపు పోలీసుకేంద్ర కార్యాలయం అతిదారుణంగా దోపిడికి గురి అయింది

సోమవారంఉదయం అధికారులు ఎకౌంట్స్ డిపార్టుమెంటులోకి వచ్చి చూడగా అందులో ఒక గోడ బీరువా కాళం పగలకొట్టివున్నది బీరువాలో ఉన్న 400 రూపాయల కరెన్సీనోట్లు మాయమయినవి

ఆఫీసు దస్త్రాలు గదిలో చెల్లాచెదరుగా పారవేయబడి ఉన్నవి (యు.పి.ఐ)

ఉగాదికి ఆంధ్రరాష్ట్రం ఏర్పడాలని ఆకాంక్ష

వాంఛూ నివేదిక ప్రకటనకై కౌన్సిల్లో ప్రశ్న: పార్లమెంటు ఆంధ్రసభ్యుల ఆదుర్దా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: బుధవారం నాడు ప్రారంభమయే పార్లమెంటు సమావేశంలో దూరప్రాచ్య పరిస్థితి భాషా రాష్ట్రాల సమస్య, జమ్మూలో ప్రజా పరిషత్ ఉద్యమం అనేవి ప్రధాన పాత్రను ధరించబోతున్నవి వాంఛూ నివేదిక మీద మద్రాసు సభ్యులలో నేతాజీ, భాషారాష్ట్రవాదు లందరికీ విశేష ఆసక్తికలిగింది దానిని పార్లమెంటులో ప్రకటించడం జరుగుతోందో లేదో తెలుసుకునేందుకు అప్పుడే కౌన్సిల్‌లో ప్రశ్నకు నోటీసు ఇవ్వబడ్డది.

కొత్తదిల్లీలో ఆంధ్ర పార్లమెంటు సభ్యులు ఉగాదినాటికి ఆంధ్రరాష్ట్రం కావాలని తొందరపడుతున్నట్లు కనిపిస్తున్నది

ప్రెసిడెంట్ బి పి హోనకర్ ఛాంబర్లోలో తిరుగుతున్న చర్చ భాషా రాష్ట్రాల విషయమై పార్టీ విభేదంలేకుండా పార్లమెంటు సభ్యులంతా ఆందోళన వెల్లడిస్తున్నారు. ఈనూతన చర్చనీయాంశాన్ని పట్టి భారత ప్రభుత్వం వైఖరిని అధ్యక్షుడు తన ప్రారంభోపన్యాసంలో కానీ, ప్రధాని చర్చలో కానీ వివరించాలని ప్రతిపక్షపక్ష సభ్యులు ప్రశ్నించే సూచనలు కూడ కనిపిస్తున్నవి

మరణ సుంకాల బిల్లు

బొంబాయి, ఫిబ్రవరి 6 బడ్జెట్‌లో మరణసుంకాల విధింపుబిల్లునుసరించిన అనుమానాలవల్ల బొంబాయి స్టాక్ మార్కెట్ కొంత మందగించింది

'ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో కొంత ఆలస్యంసంభవం'

న్యాయమూర్తి వాంఛూ అభిప్రాయం

జోధ్‌పూర్, ఫిబ్రవరి 11 ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై తాము సమర్పించిన నివేదికలో చేయబడిన సిఫార్సులంటూ పత్రికలలో ప్రచురితమవుతున్న వార్తలు దత్తపోహాగా వారే నని న్యాయమూర్తి వాంఛూ నేడిక్కడ అన్నారు

భారత ప్రభుత్వానికి తమ నివేదిక సమర్పించిన మీదట వాంఛూ ఇక్కడికి వచ్చారు వారిల్లా అన్నారు: ప్రధానమంత్రి హోంమంత్రి అఖిల పక్షించిన ప్రకారం పెట్టుకొన్న వ్యవధిలోగా, అంటే పార్లమెంటు బడ్జెట్ సమావేశంలోగా, నివేదిక సమర్పించాము. కేంద్ర పాధ్యమైనంత త్వరలో నిర్ణయం చేయవలసిన బాధ్యత భారత ప్రభుత్వానిది అయితే ఈ సమస్య సంతతిని రాష్ట్రం రాజకీయ, ఆర్థికస్థితికులు దృష్ట్యా తర్కవభిన్న చేయడము, దట్ట సంబంధమైన చిక్కులతో అధిగమించడము అవసరం కనుక నిర్ణయాన్ని అమలు చేయడానికి అనుకొన్న దానికంటే మరికొంత కాలం పట్టవచ్చునని అనుకొంటాను"

తర్వాతి వాంఛూ ఆ ప్రాంతీయ ప్రజలకు రాజకీయ నైతిక్యం విశేషమైన దంటూ, పర్యటనలో చేత్రాన్ని కోరే యువకుల సేకడం తతు కోసమస్య అయిందని ఛలోక్తి అన్నారు

'ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో కొంత ఆలస్యంసంభవం'

న్యాయమూర్తి వాంఛూ అభిప్రాయం

జోధ్‌పూర్, ఫిబ్రవరి 11 ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై తాము సమర్పించిన నివేదికలో చేయబడిన సిఫార్సులంటూ పత్రికలలో ప్రచురితమవుతున్న వార్తలు దత్తపోహాగా వారే నని న్యాయమూర్తి వాంఛూ నేడిక్కడ అన్నారు

భారత ప్రభుత్వానికి తమ నివేదిక సమర్పించిన మీదట వాంఛూ ఇక్కడికి వచ్చారు వారిల్లా అన్నారు: ప్రధానమంత్రి హోంమంత్రి అఖిల పక్షించిన ప్రకారం పెట్టుకొన్న వ్యవధిలోగా, అంటే పార్లమెంటు బడ్జెట్ సమావేశంలోగా, నివేదిక సమర్పించాము. కేంద్ర పాధ్యమైనంత త్వరలో నిర్ణయం చేయవలసిన బాధ్యత భారత ప్రభుత్వానిది అయితే ఈ సమస్య సంతతిని రాష్ట్రం రాజకీయ, ఆర్థికస్థితికులు దృష్ట్యా తర్కవభిన్న చేయడము, దట్ట సంబంధమైన చిక్కులతో అధిగమించడము అవసరం కనుక నిర్ణయాన్ని అమలు చేయడానికి అనుకొన్న దానికంటే మరికొంత కాలం పట్టవచ్చునని అనుకొంటాను"

తర్వాతి వాంఛూ ఆ ప్రాంతీయ ప్రజలకు రాజకీయ నైతిక్యం విశేషమైన దంటూ, పర్యటనలో చేత్రాన్ని కోరే యువకుల సేకడం తతు కోసమస్య అయిందని ఛలోక్తి అన్నారు

భారత రైల్వేల శతవార్షికోత్సవం

మార్చి 8 నుంచి ఢిల్లీలో ప్రత్యేక ప్రదర్శనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: రైల్వేల శతవార్షికోత్సవసందర్భావ ప్రభుత్వం ఇక్కడ ఒక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తున్నది.

ఈ ప్రదర్శనం మార్చి 8 వ తేదీన ప్రారంభమై ఏప్రిల్ 16 వ తేదీ ప్రాంతాల ముగింపుకు వస్తుంది

ఈ ప్రదర్శనం ఏర్పాటుచేయటంలో రెండు ముఖ్యమైన వుద్దేశాలు వున్నాయనీ, రైల్వేలను సూచిస్తే సమాచారం అంతా ప్రజానీకానికి తెలియచేయటం ఒకటి, రైల్వేలకు కావలసిన వస్తుసామగ్రిని ఉత్పత్తిచేయడంలో స్వదేశంలోని పెట్టుబడిదారులు ప్రభుత్వానికి ఎంతవరకు తోడ్పడతారో తెలుసుకోవాలనేది రెండవ అని రైల్వేబోర్డు అధ్యక్షులు బధ్వార్ గారు వివరించారు. ప్రైవేటు పెట్టుబడిదారులు గనక ముందుకువచ్చి రైల్వేలకు కావలసిన వస్తుసామగ్రి ఏదీ ఆయినా తాము ఉత్పత్తి చేసిపెడతామని ముందుకొచ్చినట్లయితే, ఆ పరిశ్రమలో ప్రభుత్వం వారితో పోటీ చేయదు ప్రైవేటు పెట్టుబడిదారులు ముందుకు రాకపోవటంవల్లనే, ప్రభుత్వం స్వంత కార్ఖానాలను, తలకు మించిన భారమేఅయినా, అభివృద్ధి చేసుకోవలసివస్తోంది.

ఇంకో 3 సంవత్సరాలలో భారతీయ రైల్వేలకు కావలసిన సామగ్రిలో నూటికి 80 వంతులు స్వదేశంలోనే ఉత్పత్తిచేసుకోగలుగుతాం

ఇండియా కంటె పారిశ్రామికంగా వెనుకబడివున్న దేశం రైల్వేల విషయంలో నూటికి నూరుపాళ్ళు స్వయంపోషకం కావడానికి చాలా సంవత్సరాలు పడుతుంది అని ఆయన వివరించారు.

ఈ ప్రదర్శనం సందర్భంలో దేశంలో రెండు ఎగ్జిబిషన్ ట్రైన్లు కూడా తిరుగుతాయని ఆయన వెల్లడి చేశారు.

రష్యన్ ప్రతినిధి కార్యాలయంపై బాంబు

బెల్ అపీవ్‌లో సంఘటన: ఇజ్రేల్ ప్రధాని విమర్శ

టెల్‌అవీవ్ ఫిబ్రవరి 10 ఇక్కడి పోలియట్ ప్రతినిధి కార్యాలయంపై గత రాత్రి ఎవరో బాంబు వేశారు భవనం కొంతభాగం ధ్వంసమైపోయింది పోలియట్ ప్రతినిధి కార్యాలయ సిబ్బందిలో యిద్దరు గాయపడ్డారు.

ఈ చర్య దుర్మార్గమైనదనీ ఇజ్రేల్‌కు అగౌరవం తెచ్చేటట్టిదనీ ప్రధాని బెన్‌గురియాన్ విమర్శించారు. ఈ పని చేసినవారు ఇజ్రేలుకు హితులుకారనీ శత్రువులనీ వీరిని పట్టుకొని కఠినంగా శిక్షిస్తామనీ అన్నారు

కమ్యూనిస్టు వ్యతిరేకపక్ష నాయకుడు మాపీజ్ షిబర్‌తో పాటు 30 మందిని ఈ సందర్భంలో పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపింది యీ ఘటనపై అత్యవసర చర్చ జరపాలని కమ్యూనిస్టు పార్టీవారు పార్లమెంటును కోరారు

పోలియట్ ప్రతినిధి కార్యాలయ రక్షణకై వెనుక భాగంలో ఇజ్రేలు పోలీసులనువుంచడానికి కార్యాలయం వారు అంగీకరించలేదట. తగు దర్యాప్తు చేసేందుకు ఈ రోజు పరకూ పోలీసులను భవనంలోకి రానివ్వలేదు

గత ఏడాది రైల్వేలపై రు 290 కోట్ల రాబడి

క్రిందితరగతి ప్రయాణీకులవల్ల ఎక్కువ ఆదాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: గడచిన మూడేళ్లుగా రైల్వేలమీద ఆదాయం ఒక ఏడాదికన్న ఇంకో ఏడాది పెరుగుతూ వస్తోంది రైల్వేబోర్డువారు ప్రకటించిన 1951-52వ సంవత్సరపు లెక్కలనుబట్టి, ఆ సంవత్సరంలో రైల్వేలమీద పెరిగి 290 82 కోట్ల రూ వరుమానం వచ్చినట్లున్నది, ఇందులో ప్రయాణీకులవల్ల వచ్చింది 109 88 కోట్ల రూపాయలున్నూ, సరుకు రవాణావల్ల వచ్చింది 156 79 కోట్ల రూపాయలున్నూ అని తేలింది

అంటే గత సంవత్సరం 1950-51లో కన్నా 27 81 కోట్ల రూ ఆదాయం ఎక్కువ వచ్చింది ఆ ఒక్క సంవత్సరమే ఏమిటి, రైల్వేల మీద యిదివరకు ఎప్పుడుకూడా ఇంతటి రాబడి వచ్చి వుండలేదు పోతే యీ రైల్వేల నిర్వహణ క్రింద ఆ సంవత్సరం అయిన ఖర్చు 194 04 కోట్లు అంటే 1950 51 లో కన్నా 18 81 కోట్లు మాత్రమే ఎక్కువ ఖర్చు అయింది

ఆదాయంలో నుంచి అరుగుదలనిధి క్రింద జమకట్టిన మొత్తం 30 21 కోట్లు ప్రతిత చిల్లర ఖర్చులు అనీపోగా తేలిన నికరాదాయం 61 75 కోట్లు కొత్త ఒప్పందాన్ని అమలుపరించి ఇందులో నుంచి జనరల్ రెవిన్యూ క్రింద 33 41 కోట్లు జమకట్టబడింది అంటే నికరంగా 28 34 కోట్లు రూ మిగిలి తేలింది ఈ మిగిలిన మొత్తంలో నుంచి 10 కోట్లు విశేష అభివృద్ధి నిధి క్రింద తక్కిన 18 34 కోట్లు రెవిన్యూ రిజర్వు క్రింద జమకట్టబడింది

1951 52 లో 28 34 కోట్ల రూపాయలు మిగులు తేలితే 1950-51 లో నికరంగా 15 05 కోట్లు రూ మాత్రమే మిగిలింది

గుడ్సురవాణా 1950-51 లో కన్నా నూటికి 7 4 వంతులు పెరిగింది కాని ప్రయాణీకుల రాకపోకలు మాత్రం కొద్దిగా తగ్గాయి

1950 51 లో మొత్తం 130 కోట్ల 80 లక్షలమంది ప్రయాణీకులు 4167 కోట్ల 20 లక్షల మైళ్లు ప్రయాణం చేశారు కాని 1951 52 లో 128 కోట్ల 20 లక్షల మంది ప్రయాణీకులు 8955 కోట 10 లక్ష మైళ్లు మాత్రమే ప్రయాణం చేశారు అయితే క్రింది తరగతుల ప్రయాణీకుల సంఖ్య పూర్వం కన్నా కొద్దిగా పెరిగినట్లు తెలుస్తున్నది.

గాంధిస్టుల్ ఒప్పందానికి దక్షిణాఫ్రికా స్వస్తి

దేశీయశాఖామంత్రి డాంగ్రెస్ ప్రకటన

జోహాన్స్‌బర్గ్, ఫిబ్రవరి 10: స్మట్స్-గాంధి ఒడంబడికను రద్దు చేయడానికి నిశ్చయించినట్లు దక్షిణాఫ్రికా ప్రభుత్వం నేడు ప్రకటించింది దక్షిణాఫ్రికాలో భారతీయుల ప్రవేశం ఇన్నాళ్ళూ ఈ ఒడంబడిక ననుసరించి వుండేది ఇందుకు సంబంధించి ఒక శాసనాన్ని ధరిమిలా చేస్తారట కాని ఒడంబడిక నేటినుంచీ రద్దు అయినట్లే ఎంచుతారట

దేశీయాంగ మంత్రి డాంగ్రెస్ నేడు సమావేశాన్ని కాపిటల్ లో పిలిచి మాట్లాడుతూ, అప్పట్లో ఇక్కడవుండే భారతీయ పురుషుల సంఖ్యకూ, స్త్రీల సంఖ్యకూ చాలా వ్యత్యాసం వున్నందున ఈ ఒడంబడికకు కొంత అవసరం వున్నదనీ, కాంగ్రెసేతర భారతీయ స్త్రీలూ పిల్లలూ, కాపురంతో ఆ వ్యత్యాసం తొలగిపోయిందనీ కనుక దీని అవసరం లేదనీ అన్నారు. ఈ ఒడంబడిక అనంతరం ఇంతవరకూ మొత్తం 4929 మంది భారతీయ స్త్రీలూ, పిల్లలూ ఈ దేశానికి వచ్చారు ఈ కాపురాన్ని అమలు జరపడంలో, ముఖ్యంగా భారతీయులకు సంబంధించడంలో కొంత చిక్కు వస్తున్నది అందువేత ప్రభుత్వం ఈ పోకడ్యాన్ని రద్దుచేసి మామూలు పద్ధతులకే భారతీయుల ప్రవేశానికి శక్తిత చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. భారతీయులు కొందరు ఈ దేశానికి అక్రమంగా వలసవస్తుండడం కూడా జరిగింది ఇటువంటివి నిరోధించడానికి దేశంలోవున్న వారందరి జాబితా తయారుచేయడం అవసరం ఈ దృష్టితో భారతీయుల జాబితాను త్వరలో తయారుచేయాలని దేశీయాంగ శాఖకు ఉత్తరువు ఇవ్వడమైనది. అని ఆయన చెప్పారు

ఈ విషయమై ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయబడతాయని నేటాల్ భారతీయ సంఘాధ్యక్షుడూ, దక్షిణాఫ్రికా భారతీయసంఘ సంయుక్త కార్యదర్శి అయిన పి ఆర్ పాథర్ అన్నారు. ఈ ఒడంబడిక మలాన్ దేశీయాంగ మంత్రిగా వుండగా చేసుకోబడిందనీ, భారతీయులు సుఖంతమైన జీవితానికి అవకాశం కలిగించడమే దీని లక్ష్యమనీ ఇప్పుడు దీనిని రద్దు చేయాలని డాంగ్రెస్ ఉద్దేశపడుతున్నట్లయితే, ఈ ప్రభుత్వం చేసుకొనే ఒడంబడిక లేవీ పాటింపబడుతాయనే నమ్మకం వుండదనీ ఆయన అన్నారు. గడచిన 25 ఏండ్లలో మొత్తం 16 వేల మంది భారతీయ స్త్రీలూ, పిల్లలూ ఈ దేశం వచ్చారు పాలకీ సగటున 640 వచ్చినట్లు తేలింది ఈ మొత్తం వేలాదిగావచ్చే యూరపియన్లతో పోలిస్తే సముద్రంలో నుంచిచిటికె బిందువుగా వుంటుంది ఇప్పుడు ఈసమస్యను తీసుకువచ్చారంటే వచ్చే జనరల్ ఎన్నికలలో ప్రభుత్వపక్షానికి ఒక వివాదం ఇచ్చేందుకే అయివుంటుంది ఈదేశపు రాజకీయాలలో భారతీయులస్థితి పుట్టి కాలక్రమేణ వున్నదనేందుకు ఇదొక నిదర్శనం అనికూడా వారన్నారు

త్వరలో వస్తూంది

కృష్ణా పిక్చర్స్ వారి

అమ్మలుక్కలు

* N T రామారావు * పద్మిని * అమర్‌నాథ్
* రేలంగి * డా శివరామకృష్ణయ్య * లలిత
* సురభి బాలసరస్వతి * ఋష్యేంద్రమణి
* సూర్యకాంతం నటించిన అద్భుత సాంఘికచిత్రము

డైరెక్టర్: యోగానందం
సూపర్విషన్: ప్రసాద్
కథ: సదాశివబ్రహ్మం

...చమ్రియా రిలీజు...

శ్రీ సీతారామ గానసభ తెనాలి
15-2 58 బుధవారం సాయంత్రం 6 గంటలకు
శ్రీ ఈదర నాగరాజు
శ్రీ సరిజ శ్రీ సూరి
పాల్గొనుచు కామరుబ్బయ్య హ్మారకసభ

ప్రకటన

ఏలూరు మ్యునిసిపాలిటీ

ఇందుమూలముగా అందరకు తెలియ చేయునదేమనగా, 1953 54 సంవత్సర మునకు, మార్కెట్లు, కాట్టు స్టాండులు, బస్సు స్టాండులు, జంతు వధశాలలపద్ధతి ప్రజా పనులు చేసుకునే హక్కున్ను, బస్సు స్టాండులోని యీయు, మరియు యితర ప్రదేశములలోను యున్న క్యూనిసిపల్ పెట్టె దుకాణములు వాడుకునే హక్కున్ను, టోలుగేటు పెట్లు, లత్తుక్క చెర్వు గట్టు మెరక పొగు లీజు హక్కున్ను, చెర్వులలోని తామరాకులు వగైరా 16—2—58 వ తేది సోమవారము ఉదయము 9 గంటల నుండి, మ్యునిసిపల్ ఆఫీసు వద్ద కమీషనరు గారిచే బహిరంగముగా వేలము వేయబడును.

6—2—58 వ తేది గల పశ్చిమ గోదావరి జిల్లా గజెట్‌లో ప్రచురించిన షరతులు వర్తించును వలయు విషయములు, ఆఫీసు పనిచేయు కాలమున ఆఫీసులో తెలుసుకొనవచ్చును

మహమ్మద్ మెహదీ హసన్,
6 2 58. కమీషనరు, ఏలూరు.

హెడ్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్సు రెన్సు సొసైటి లిమిటెడ్ పోస్టు బాక్సు నెం 1459 తేనాంపేట మద్రాసు 18 వారు నెం. 7107వ శ్రీ వట్టం మీరా స్వామి క్లాక్ మర్చెంట్, నెల్లూరు వారి పేర జారీచేసిన పాలసీ పోయినదని నోటీసు వచ్చినందున ఈ నోటీసు ప్రకటించిన 30 రోజులలోగా ఆ పాలసీ లేనంతట ఒరిజనలుకు మారు దస్తావేజు జారీచేయబడును వి వెంకటాచలం సెక్రటరీ మద్రాసు 10 2 53

వేలము అమ్మకము

శ్రీ చెన్నమల్లేశ్వరర్ & కేశవ పెరుమాళ్ దేవస్థానంవారి భూములో కట్టబడిన నెం 91 అన్నపిళ్లై వీధి (కార్పొరేషన్ వర్కుషాపు) యెదురుగా వడమలపేట చివర) శిథిల మగుచున్న 8 పాత్రు ఇగరిగి వ్యాపారమునకు పనికిరాదు మరమునకు అమ్మగల దాని యావత్తు కట్టడము మాత్రము 16-2 1953 తేది సోమవారం బహిరంగంగా 4 30 గంటలకు వేలమువారు అనుమతి మీద వదలబడు యింటివద్ద మెస్సర్సు బ్రిట్ & కంపెనీ హైకోర్టు & గవర్నమెంటు అకౌంటర్లు నెం 2/3 లజ్జాదేవి వీధి ఏటి మద్రాసు వారిచే వేలములో విక్రయింపబడును (ఖాళీయిల్లు స్వాధీనానికి ఉన్నది)

పెండరు నోటీసు

ఈ దిగువ ఉదహరించిన పనికి ఈ క్రింద పంతకము చేసిన వారిచే 24 2-1958 తేదిని నీలజపేసిన పెండర్లు కాయంకాలము 5 గంటలవరకు తీసికోబడి ఆ రోజునుండి 30 గంటలకు తెరవబడును పెండరులు ఆఫీసు పనిచేయు కాలములో ఉదయముగా పట్టుయిచేయబడును

పని పేరు	ఎస్టిమేటు మొత్తము
బండారు వారి విధిలో మురికి కాల్వ కట్టుట.	రు. 4,200/-
డిపాజిట్	రు. 50/-

వి వి సూర్యనారాయణ,
కానపల్లి } ప్రెసిడెంటు,
6 2 58 } పంచాయితీ బోర్డు

1951 మద్రాసు అక్టు XIX, సెక్షన్ 35 (1) ప్రకారం
ప్రొసీడింగ్సు
నోటీసు నెం 54700/53-
J D L తేది 27—1—1958.

అనంతపూరు జిల్లా కాకినడ తాలూకా, కాకినడ గ్రామములో శ్రీ చింతల పుల్లయ్యస్వామి దేవస్థానము కాలువ, కాకినడ గ్రామ టి డి. నెం 68 లో S నెం 419 లో యు 2 19 సెంట్లు ఇళ్లస్థలములు క్రింద విక్రయించుటకు ఉద్దేశించి కనదగు దేవస్థానము ఎక్జిక్యూటివ్ ఆఫీసరు గారు దరఖాస్తు పంపియున్నారు. గాన యీ విషయములో ఆక్షేపణల ట్రస్టీలు, ఇతర వ్యక్తులు పై ప్రతిపాదన విషయములో గల ఆక్షేపణలు, సలహాలు ప్రొసీడింగుగా 10—3—1958-వ తేదీలోగా యీ ఆఫీసుకు పంపగోరడమయినది

టి యం చిన్నయ్య పిళ్లై,
కమీషనరు.
మద్రాసు హిందూ రిలిజియస్ & ఛారిటబుల్ ఎండోమెంట్సు కమిషనరు ఆఫీసు, మద్రాసు-17

మదరాసు రేసులు
1952 - 53
ఫిబ్రవరి సమావేశము
గురువారము - 12 ఫిబ్రవరి 1953
"మిషన్ మాన్సు" కప్పు
ఆదివారము 15 ఫిబ్రవరి 1953
"కలకత్తా" కప్పు

ప్రకటన

ఫిబ్రవరి 12 వ తేది మహాశివరాత్రి యగుటచే మా కార్యాలయమునకు సెలవు కాన 13-వ తేదీగల పత్రిక వెలువడదు మేనేజరు

గంటల పంచాంగం

పంచాంగ పంచి మాసము బహు త్రియోదశి
1953 పంచి ఫిబ్రవరి 12 గురువారం
సూర్యోదయ 1 41 ఉదయం 7-54
సూర్యాస్తమయం 6 55 కు కాన 11-26 ల 12 51 కు మహాశివరాత్రి
బహు చతుర్దశి ఫిబ్రవరి 18 శుక్రవారం
సూర్యోదయ 10-17 క్ర పా 5-8 సూర్యాస్తమయం 8-39 ల 10 8 కు

ఆంధ్రపత్రిక

ఓడలేయని యొకరింపని కథనం
యుద్ధమే తన కుల జాతి గతి ఆ
కొడుకుతో కలిసేయనిని కథనాయకుడు
పరదుదర్శపరమం కెంపీ (మహారథము)

పంచాంగ పంచి మాసము బహు త్రియోదశి
గురువారం

ఐసెన్ హోవర్ 'చైనా విధానం'

చైనాతో యుద్ధం ప్రారంభమైనదనే అమెరికా పాలక వర్గానికి చెందిన ప్రముఖులు భావిస్తున్నారు అటంబాంబు ప్రయోగం ద్వారా చైనాపై శీఘ్రంగా విజయాన్ని సాధించాలనికూడా అమెరికా సైనిక ప్రముఖులు ఆత్రంగావున్నారు

అమెరికా చైనాతో యుద్ధం ప్రారంభించినా, ఆ యుద్ధం కేవలం అమెరికా, చైనాలకు మాత్రమే పరిమితమై వుంటుందని అమెరికాగాని, చైనాగాని విశ్వసించుటకు ఏ మాత్రం ఆస్కారం లేదు, వాషింగ్‌టన్ అధికారులు ప్రకటించినట్లు చైనా-అమెరికా యుద్ధం ప్రారంభం అయితే అది త్వరలోనే ప్రపంచయుద్ధంగా పరిణమించగలదు

కొరియా యుద్ధం తీవ్రమైన సమయంలో కమ్యూనిస్టు చైనా సేనలు ఉత్తర కొరియా పక్షాన సమితి సేనలతో యుద్ధానికి దిగవని నమ్మిన మెకార్థర్ ప్రభృతులు, తిరిగి ఇప్పుడు రష్యా సేనలు పెకింగ్ ప్రభుత్వ సహాయానికి రావని తలంచిన అందు ఆశ్చర్యపడవలసినది ఏమీ లేదు కాని కేవలం నామమాత్రంగా వున్న 'జాతీయ' చైనా సేనలకు తగినంతగా ఆయుధాలను అందచేయడంద్వారా కమ్యూనిస్టు చైనాను జయింపగలమని అమెరికా అధికారులు ఆశిస్తున్నారేంటేమాత్రం ఆశ్చర్యపడకతప్పదు. ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరం బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు దాదాపు ముప్పాడు సంవత్సరాలు 'వైట్ రష్యన్' సేనలకు అన్నివిధాల సహాయపడి, అవసరమైన సందర్భాలలో ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనికూడా రష్యాలో కొత్తగా ఏర్పడిన బోల్షివిక్కు ప్రభుత్వాన్ని కూలదోయలేకపోయినవి అయినప్పుడు అమెరికా స్వయంగా యుద్ధాన్ని సాగించక చాంగ్‌కైషేక్ సేనలద్వారా 'చైనా'ను జయింపగలమని అమెరికా అధికార వర్గములు ఆశించడం విపరీతం కాదా?

కొరియాయుద్ధం విస్తృతం కాకుండా చేయడానికి అమెరికా వెనుకటి అధ్యక్షుడు ట్రూమన్ ఫార్మోజా తీరాన అమెరికా సప్తమ నౌకాదళాన్ని కాపుదలగా వుంచారు జనరల్ ఐసెన్‌హోవరు అధ్యక్షుడవదనిని స్వీకరించిన వెంటనే ఈ నౌకాదళ ఉపసంహరణకు ఉత్తరువు లిచ్చారు ఇందువల్ల కొరియా యుద్ధం త్వరగా ముగింపుకు రాగలదని ఐసెన్‌హోవరు ప్రభృతుల విశ్వాసం ట్రూమన్ ప్రభుత్వం క్రిందటి ఆరు ఏడు సంవత్సరాల్లో అనుసరించిన విధానం వల్ల ఆసియా ప్రజల్లో అమెరికాపట్ల ద్వేషభావం ప్రబలిందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి విలియం డగ్లస్, స్వయంగా పరిస్థితులను పరిశీలించినమీదట వెల్లడించారు ట్రూమన్ విధానంకంటే తీవ్రమైన విధానాన్ని ఐసెన్‌హోవరు ప్రభుత్వం అనుసరిందడంవల్ల ఆసియా-అమెరికా సంబంధాలు ఎట్టి విపరీతామాన్ని పొందగలవో వేరుగా చెప్పనవసరం లేదు

ఐసెన్‌హోవరు ఫార్మోజా తీరంలోని అమెరికా నౌకాదళ ఉపసంహరణతో తృప్తిపడినట్లు కన్పించదు. చైనాపై పూర్తి దిగ్బంధనాన్ని ప్రయోగించడానికి అమెరికా ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఈవిషయమై ఇంతవరకూ ఎట్టి నిర్ణయము జరుగలేదని సెనేట్ వైదేశిక వ్యవహారాల సంఘ అధ్యక్షుడు ప్రకటించినప్పటికీ, చైనా కోస్తాపై నౌకా దిగ్బంధనకు సంబంధించిన దర్యలను అమెరికా త్వరలోనే తీసుకొనగలదని భావించుటకు తగిన ఆధారాలు లేకపోలేదు రెండు సంవత్సరముల క్రితం ఈదర్యల ప్రస్తక్తి వచ్చినప్పుడు కొరియాకు సేనలను పంపిన అనేక మిత్ర రాజ్యాలు ఈ దర్యలకు తమ తీవ్ర ప్రాతికూల్యమును ప్రకటించి యుండెను ఈ విషయాన్ని వెల్లడిస్తూ అప్పట్లో అమెరికా నౌకాదళాధిపతిగా వున్న అడ్మిరల్ ఫారెస్టుమెర్సన్ అమెరికా మాత్రమే చైనాపై నౌకా దిగ్బంధనాన్ని ప్రయోగించిన ప్రయోజనం వుండదని వెల్లడించారు రష్యా ఈదిగ్బంధనాన్ని ఛేదించడానికి అవసరమైన సైనిక దర్యలు తీసుకొనవచ్చునని కూడా ఆయన ఆనందర్భంలో హెచ్చరించారు

ఈ రెండు సంవత్సరాల్లో ఈ సమస్యలపట్ల మిత్ర రాజ్యాల వైఖరిలో ఎట్టిమార్పూ రాలేదు. బ్రిటిషుప్రభుత్వం ఇప్పటికీ అమెరికా ప్రభుత్వ చైనా విధానాన్ని విమర్శిస్తూనేవున్నది ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఇలాంటి విధానాలను అవలంబించడంవల్లనే ప్రజా సామాన్యంలో కమ్యూనిస్టు దేశాలయెడ సానుభూతి అధికమవుతున్నది అమెరికా విధానాలవల్ల అసంతృప్తి ప్రబలుతున్నది

జనరలిస్సిమో చాంగ్‌కైషేక్‌ను జనరల్ ఫ్రాంకోవలె తయారుచేయగలమని ఐసెన్‌హోవరు, వారి సలహాదారులు ఆశిస్తే వారు తీరని ఆశాభంగాన్ని పొందగలరు జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ పరిస్థితి జనరల్ ఫ్రాంకో పరిస్థితికంటే అధ్వాన్నంగా వున్నదని, అమెరికా అన్నివిధాలా సహాయం చేసినా చైనాభూభాగంనుంచే పారిపోయిన చాంగ్‌కైషేక్ తిరిగి చైనాభూభాగాన్ని జయింపగలడని భావించడం ఆత్మవంచనేయని అమెరికా గ్రహించుటకు ఎంతోకాలం పట్టదు

ఫార్మోజా సమస్యపై విభేదాలు

బ్రిటిష్ ప్రజల సందేహాలుమీద బెవాన్ సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10: ఫార్మోజా జలసంధినుంచి అమెరికన్ నౌకాదళాన్ని ఉపసంహరించటంవల్ల ఆంగ్లో అమెరికన్ సంబంధాలు కొంత చెడిపోయినవి కనుక, ఆ నిర్ణయం చాలా శోచనీయమయినదని బ్రిటిషువారుపక్షం లేబర్ శాయకుడు బెవాన్ పేర్కొన్నాడు

రాజకుమారి అమ్మతిగార్ ఆహ్వానం మీద మూడు వారాలపాటు ఇండియాలో పర్యటించేనిమిత్తం నేటిఉదయం ఆయన ఇక్కడికివచ్చారు

"కస్సెల్వెటివులయేది, లేబర్ పక్షం వారయేది, బ్రిటిషుప్రజలు యావత్తూ ఈ అమెరికా చర్యలవల్ల కాంతికి తీవ్ర ప్రమాదం కలుగుతుందని నమ్ముతున్నారు ఈవాదు ప్రపంచాన్ని చీలదీస్తున్నది పరస్పరభయమే రష్యా హుంకరంగా వికృతిని కాపాడుకోవాలంటే బయటివాళ్లే చెడుకు అవసరం అమెరికా తన చాలాధికం కలదికనుక, ఎక్కువబలం కలదికనుక భయపడుతున్నది

ఐసెన్‌హోవర్ నిర్ణయం పట్టి బుద్ధి లేనిది అని బ్రిటిష్ ప్రజలు భావిస్తున్నారా? ముందుగా సమిని సంప్రదించకుండా అమెరికా అపని చేసింది పంపటానికి ధైర్యంలేక గాయపరచినట్లుగా ఉన్నది ఆ చర్య అమెరికన్లు చాంగ్‌కైషేక్ ఓడిపోతే తమకు నామోషీ అని భావిస్తారా? అనేక సంగతులు వివరించి సోవియట్ ఆమోదించిన మీదట ఏర్పడ్డది నవచైనా-దానిని తోసి రాజని విదేశీయ సహాయంతో ఏర్పడే ప్రభుత్వాన్ని చైనా ప్రజలు పరాంచరు

అన్నిటికన్నా ప్రమాదం తక్కువగా ఉన్న రంగంలోకి అమెరికా తన పాదాన్ని సంపత్తిని తేలుస్తున్నందుకు యూరప్ యావత్తూ ఆందోళన చెందుతున్నది

కొరియా సంప్రదింపుల వైఫల్య కారణం

కొరియా సంప్రదింపులు విఫలం కావటానికి యుద్ధఖయిదీల పనుస్యప్రధాన కారణంకాదు విప్లవ వ్యతిరేకులచేత తనుమీద తిరుగుబాటు చేయించటం జరుగుతుందని చైనాకు భయంఉన్నంతవరకూ పోరాటం సాగుతుంటే ఉంటుంది వెనకాల ఇటువంటి కారణం లేదనే ఒక్కఖైదీల పనుస్య మీద నే యుద్ధం సాగుతూఉంటుందని ఎవ్వరూ అనుకోరు" అని ఆయన అన్నారు

ప్రస్తుత చర్య.

ప్రస్తుతం పరిస్థితులను చక్కచేయటానికి ఏమిచేయాలని అడిగగా పనిలో చైనాస్థానాన్ని భారీగా ఉంచటమే (కొమిటాంగ్ పక్షీయాన్ని రద్దు చేయటం) పని అయన జవాబిచ్చారు

ఇండియా విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ, నెహ్రూ ప్రసంగాలకు ప్రపంచంలో విశేషమయిన విలువ ఉన్నదనీ, అయితే ఆయన ఒకఖండపు ప్రతినిధి (ఆసియా లేక ఆఫ్రికా) అన్న అభిప్రాయం కలిగితేమాత్రం ఆపదభిప్రాయంపొయేదనీ ఆయన అన్నారు

నెహ్రూ తన పేక రాష్ట్రపతినీ, తన ప్రధానినీ కలుసుకుంటారని తెలుస్తున్నది.

ఆయన ఇంకా తన కింది అభిప్రాయాలను వెల్లడించారు.

(1) దూర ప్రాచ్యం లో జరుగుతున్న సమస్యలను తీసుకోకుండా తమ ప్రజల దగరకుంచే పేరకించాలని ప్రయత్నిస్తే కలిగినయిన చర్యలను తీసుకోవలసి వస్తుంది రష్యాలో ఇందువల్ల కేంద్రీకరించబడ్డ ప్రభుత్వం ఏర్పడ్డది బ్రిటన్‌లోకూడా బలంతప్పకుండా పద్ధతిలవల్ల పారిశ్రామికవ్యవస్థ ఏర్పడ్డది.

(8) బ్రిటన్‌లో రాజకీయ పక్షాలన్నీ ఆయుధనిర్మాణం విషయమై క్రమంగా బెవాన్ బాటలోకి పోవుచున్నవి పాంథుకసేవా కార్యక్రమాలను రద్దుచేసి ఆయుధాలకు నిర్మించకూడదు. టర్కీలో ప్రభుత్వంలో ప్రజారోగ్య పథకాలు కార్యక్రమాలు చాలా దెబ్బతింటున్నవి

ఐసెన్ హోవర్ విధానంపై టిటో వ్యాఖ్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 9: రష్యా నుంచి విడిపోవటానికి తగిన ప్రోత్సాహాన్ని కమ్యూనిస్టు చైనా కాయకుడు మావో సేటుంగ్‌కు అమెరికా ఇవ్వటం లేదని యుగోస్లావ్ నాయకుడు మార్షల్ టిటో అభిప్రాయ పడుతున్నట్లు అక్కడ అమెరికన్ రాయబారిగా వున్న జార్జ్ అలెన్ నిన్న రాత్రి ప్రకటించాడు.

రష్యానుంచి చీలిపోవటం మావో సేటుంగుకు సులభం అయేట్లుగా మిత్ర రాజ్యాలు చేయాలని టిటో తనతో చెప్పినట్లు ఆయన తెలియజేశారు

తాయన చే ఇండియాలో రాయబారిగా నియమించటం జరగవచ్చునని తెలుస్తున్నది.

జాతీయ ప్రదర్శన శాలకు కళాఖండాలు

కొత్తవాటికొనుగోలుకు ప్రత్యేక సంఘ నిర్ణయం

హైదరాబాదు, ఫిబ్రవరి 9 జాతీయ చిత్రవస్తుప్రదర్శనశాలకు అపూర్వ కళాఖండాలను కొని పేకరించి యిచ్చుటకుగాను జాతీయకళా విశేషాలనిధివారు అమర్యవిర్పాటు చేసిన కొనుగోలు సంఘం ఈనెల 20 వ తేదీనాడు రెండవసారు సమావేశమై మరికొన్ని అపురూపకళాఖండాలను కొనుగోలు చేయనున్నారు ఈ సంఘంవారు గత ఆగస్టులో ఒకసారు సమావేశమై, తమ పరిశీలనకు వచ్చిన పందలాది కళాఖండాలలో కొన్నిటినివారి కొనుగోలు చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే

ఈ కొనుగోలు సంఘంలో శ్రీ దేవీ ప్రసాద్ రాయచౌధురి (న్యూఢిల్లీ), జి వెంకటచలం (హైదరాబాదు) ఖ్వాజా అహ్మద్ (హైదరాబాదు) కార్లఖందలావాలా, సౌతీందా, రాయి కృష్ణ దాసుగార్లున్నారు

ఈ జాతీయ విశేషాల నిధిసంస్థను గతసంవత్సరం ఫిబ్రవరిలో భారతి ప్రధానిగారు ప్రారంభించారు సంవత్సరంగా ఈ సంస్థ పని చేస్తున్నది

సర్విస్ కమిషన్‌లో బకరాలీకి సభ్యత్వం

ప్రదేశ కాంగ్రెసు కార్యదర్శి పదవికి రాజీనామా

హైదరాబాదు, ఫిబ్రవరి 10 ఉద్యోగసంఘపు నిర్మాంతి పుచ్చుకొన్న నవాబ్ అజంజంగగారిస్థానానికి హైదరాబాదు పబ్లిక్ సర్విస్ కమిషన్ సభ్యుడుగా నియమింపబడిన బకరాలీ మీర్జాగారు ఇవాళ ఉదయం తమ మంత్రిత్వ అధికార స్వీకరణ చేశారు హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు కార్యదర్శి పదవికి ఆయన నిన్నటి దినం రాజీనామా పెట్టారు స్వ వి

తెలంగాణా వార్తలు

గద్వాలలోని ప్రభుత్వోన్నత పాఠశాలవిద్యార్థులు మొన్నటి రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో పాఠశాల పరిశుభ్రత, సున్నం-పూతలు వగైరా పనులన్నీ తమకుతామే నిర్వహించి తమ స్వయంసేవాభిలాషను చెల్లడించారు

మహబూబాబాదు తాలూకాలో ఈనెల 1 వ తేదీనాడు రెవిన్యూ పంచాయితీ పంచాయితీ ఎన్నికలు జరిగినవి ఈ పంచాయితీలు ఏకగ్రీవంగా ఎన్నికయినవి అదేవిధంగా జిల్లా పరిషత్తు సభ్యులు ఎన్నికలు జరిగింది తాసిల్దారు కె వరదాచారి గారు గ్రామస్థుల చూపిన సహకార సహాయాలకు కృతజ్ఞత తెలిపారు తెలిపినందుకు ప్రాధాన్యాన్నిచ్చారు ప్రజలకు తెలియజెప్పారు.

బోధన్ చక్కెరఫ్యాక్టరీ చెరుకు కొనుగోలు

ధర పెంచాలని ఉత్పత్తిదారుల అభ్యర్థన

హైదరాబాదు, ఫిబ్రవరి 10:— బోధన్ పందదార ఫ్యాక్టరీకి సరఫరా చేసే చెరుకు కొనుగోలుధరను పెంచవలసిందిగా కోరుతూ హైదరాబాదు చెరుకు ఉత్పత్తిదారులు కార్మిక ప్రభుత్వానికీ, పరిశ్రమ ప్రభుత్వానికీ మరియు విజ్ఞప్తి చేసుకొన్నారు. ఫ్యాక్టరీలో పందదారదినుబడి నిలుపు మాటికి 10 రోజు ఉండినది ఈపారి 12 వ పెచ్చించుదనీ ఫ్యాక్టరీ యీ పంపకర్సిరం 80 లక్షల యూ ఆ పందదార అవసరంగాఉత్పత్తి చేయకలుగు తున్నదనీ, పందదార దినుబడి పెరుగుదలకు కారణం కాబట్టి చెరుకు పప్పయియేఅని చెరుకుఉత్పత్తి కార్మ ప్రతినిధి ఒకరు చెప్పారు. చెరుకు ధరను మణుగుకు రూ 1-8-6 ల నుంచి 1-14-0 కు పెంచమని వారు కోరుతున్నారు స్వ వి.

'డ్రైవరు అశ్రద్ధే ప్రమాద హేతువు'

మైలాపూరు విషాదసంఘటన పంచాయతీదార్ల తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 10: మైలాపూరుదగ్గర నిన్న బాయంత్రం జరిగిన బస్సు ప్రమాదంలో మరణించినవారి శవ పంచాయితీ ఈ ఉదయం జరిగింది "డ్రైవరు జాగ్ర అశ్రద్ధగా, కళ్ళుయూనుకొని అతివేగంగా బస్సు నడుపుటవలన ఈ ప్రమాదం కలిగినట్లు పంచాయితీదారులు తమ పంచాయితీ నామాలో పేర్కొన్నారు

విచారణలో బస్సు డ్రైవరు జానుమనుస్వామి, కుప్పుస్వామి, ఎల్లమ్మాళ్ అనువారు (ప్రమాదం జరిగినప్పుడు కాలిబాటమీద పూల దండ్లు కొంటున్నవారు) తదితరులు పాల్గొంటున్నారు) తదితరులు పాల్గొంటున్నారు ఆర్గురు విచారింపబడ్డారు.

ప్రమాదం జరిగినప్పుడు రోడ్డుపై జనసమ్మర్ధ మేమీలేదని, ఎదురుగా వేళపాళ్లేమీలేవని ఎల్లమ్మాళ్ మరు స్వామి కుప్పస్వామిగారలు సాక్ష్యమిచ్చారు

ఐ పి సి. 304 సెక్షను కింద బస్సు డ్రైవరు జానుపై అరెస్టు చేయబడ్డాడు

తెలంగాణా ఆంధ్ర సారస్వతోద్యమం

విల్లివాకం ఆంధ్రసంఘం సభలో ప్రశంసలు

మద్రాసు, ఫిబ్రవరి 9 విల్లివాకం ఆంధ్రసంఘం యాజమాన్యాన మొన్న ఆదివారం "కిన్నెర" పంపాదకులు శ్రీ పందిరి మల్లికార్జునరావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో డా॥ గిడుగు సీతాపతిగారు తెలంగాణా ఆంధ్ర సారస్వత్ ద్యమాన్ని గురించి ప్రసంగించారు,

డా॥ సీతాపతిగారు తమ ప్రసంగంలో 26 సంవత్సరాలుగా తెలంగాణాలో జరిగిన సారస్వత కృషిని వివరిస్తూ యిలా అన్నారు.

26 సంవత్సరాలక్రితం కొమర్రాజు లక్ష్మణరావుగారు అభిలాంధ్ర సారస్వత కళాకేంద్రాన్ని స్థాపించారు అటుపై యీకృషికి ముఖ్యంగా లోకనాథం వెంకటరావు యనగారు పర్యాలవంశేశ్వరరావుగారు మొ॥ వారు కొనసాగించి నేటి ఆంధ్ర కళాపరిషత్తుగా రూపొందించారు నేటి యువకులలో దేవులపల్లి రామానుజరావు గురుబాల హనుమంతరావుగారల కృష్ణ మిక్కిలి ప్రశంసనీయము

ఇటవల ఆలంపురంలో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు సప్తమ వార్షికోత్సవసభలో గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ సీతాపతిగారు ఆంధ్రలో ఎక్కడా ఇంతవరకు అట్టి బహ్మాండమైన సారస్వతి సభలు జరుగలేదని, మొదటిరోజు 25,000 మంది, తరువాతి ప్రతిరోజు సగటున 10,000 కు తక్కువ కాకుండా ప్రజలు ఆసభలకు వచ్చారన్నారు ఈపరిషత్తు కృషి వలన పాండిత్యం జనబాహుళ్యానికి యింతగొప్పగా వెళ్ళగల్గింది యీ సభల్లో పాల్గొన్న ప్రజల ఉత్సాహం వలన తెలియగలదన్నారు

సమావేశంలో కథకులు, కవులు, అభ్యుదయవాదులు, స్త్రీలు, పురుషులు అందరూపాలొన్నడం విశేషమన్నారు పండితులనుంచి సామాన్యులవరకు అందరికీ రసానుభూతిని కల్గించిన ఈ ఉత్సవాలలో అన్నితరగతులవారూ, అన్నిభాషలవారూ, అన్నిభావాలవారూ సమాకృతంకావడం ముదావహ మన్నారు స్త్రీలలో శ్రీమతి ఇందుమతీదేవిగారు సభారంజక మైన ఉపన్యాస మివ్వగా కథకుల సమావేశంలో శ్రీమతి ఇల్లిందల సరస్వతీ దేవిగారు పాల్గొన్నారు. ఇంకా శ్రీమతులు జాయని కృష్ణకుమారి, కొండా కనుంతిలాదేవి, మొదలగు విదుషీమణులు మురవరం ప్రతాపరెడ్డి మాడిపాటి హనుమంతరావుగారు మున్నగు అనేకమంది ప్రముఖులయితలు విద్యావేత్తలు, కవులు, పండితులు యీ ఉత్సవములలో తమ తమకృషిని విశదీకరించారన్నారు వీరందరి ఉపన్యాసములలోని ప్రత్యేక విశేషములను శ్రీ సీతాపతిగారు పోదాహరణంగా వివరించారు

తమఉపన్యాసాన్ని ముగిస్తూ శ్రీ సీతాపతిగారు తెలుగుకొంగ్రుల విద్యాదిక విషయాల్లో విల్లివాకం ఆంధ్ర సంఘం చేస్తున్నకృషిని ప్రశంసించి, వారువిర్వహిస్తున్న "దీపిక" విభిన్నమైన పత్రిక యెంతో ముచ్చటగా వున్నదని యాశీర్వదించారు.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ పందిరి మల్లికార్జునరావుగారు తమ యుపన్యాసములో గతఅర్థశతాబ్దిగా హైదరాబాదు ఆంధ్రులజరిపిన సారస్వతోద్యమాన్ని విపులీకరించారు. హైదరాబాదు జనాభాలో సగానికిపైన తెలుగువారు. 16 జిల్లాలలోను 8 జిల్లాలు పూర్తిగా తెలుగుమాట్లాడే ప్రజలతో నిండివున్నాయి. అయినవారిపురోభివృద్ధికి సైతాంప్రభుత్వశాసనంలో ఎట్టి ఆటంకాలు కల్పించ బడినదీ తెలియజేస్తూ ఇలా అన్నారు:

ఆరోజు ప్రొఫెసర్ కాళ్ళ గారి అధ్యక్షత క్రింద జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ ఆలంపల్లి వెంకటరమణారావుగారు తెలుగులో ఉపన్యసించడం కూడా తెలుగులో మాట్లాడరాదని శాసించబడింది ఈదౌర్జన్యం ఆంధ్రులతీరని అమర్యాదగా భావించి ఉద్రిక్తత అయారు. అదే రాత్రి శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు, మాడపాటి హనుమంతరావుగారు, అది రాజు వీరభద్రరావుగారు, బూర్గుల రామకృష్ణరావుగారు, అబిడూడి పోతుభట్టరావుగారు మొదలగు ఆంధ్ర ప్రముఖులు పరామర్శమై "ఆంధ్ర జనసంఘం" అనే పేర ఉద్యమాన్ని నెలకొల్పారు

తరువాత ఆంధ్రోద్యమం యెలా అభివృద్ధి చెందింది, నైజాం ప్రభుత్వం రెండుసార్లు ఆటంకాలు కల్గించింది తెలియజేస్తూ శ్రీ మల్లికార్జున రావుగారిలా అన్నారు:

"కొమర్రాజు లక్ష్మణరావుగారి అధ్యక్షతన ఆంధ్ర పరిషత్ ధర్మపురిలో స్థాపించబడి శాఖపత్రిక గ్రంథాలయం నిర్మించుట, చారిత్రక పరిశోధనలు జరిగాయి కొద్ది కాలంలోనే ఆంధ్రజన కేంద్ర సంఘం స్థాపింపబడి గ్రంథాలయోద్యమంతోబాటు పాఠశాలలో ద్యమంగూడా వ్యాప్తి చెందింది కాని 1928 లో నైజాం ప్రభుత్వం అడుగులు జరిపిన 'ఖాంజీ' పాఠశాలల నిషేధం మూలంగా దాదాపు 4,000 తెలుగు బడులు మూసివేయవలసి వచ్చింది.

తరువాత మల్లికార్జున రావుగారు పత్రికలు కరపత్రాలను ఎరిచి చెబుతూ 1922 లో "నీలగిరి" అనే ఒక వారపత్రిక, బళ్లారినుంచి "తెలుగు పత్రిక" అనే దొకటి, హైదరాబాదు నుండి "గోల్కొండ పత్రిక" కాకా నికి రెండుపొద్దు ప్రకటింపబడే వచ్చాయి. 1980 నుంచి 47 వరకు ఆంధ్రోద్యమం ముమ్మరాపరిణామ, వ్యవకపాయ కాళా ప్రదర్శనాలు మొదలగునవి జరిగాయి. యీ ఉద్యమానికి అప్పటి బ్రిటిషు ఇండియానుండి కలుగుతున్న తెలుగు పత్రికలన్నీ దోహదమిచ్చాయి. 1948 లో శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు, బూర్గుల రంగనాథరావుగార్ల అధ్వర్యాన తెలంగాణా సారస్వతపరిషత్ జరిగిందనీ శ్రీ లోకనంటి శంకరనారాయణగారి కృషిగూడా యీ విషయంలో ప్రశంసనీయమనీ శ్రీ కాళ్ళ గారన్నారు.

అలంపురం సభా విశేషాల్ని ముప్పటించి మన సంఘాలన్నియు ఇతోధిక కృషితో దినదిన ప్రవర్ధమాన మవుగల పని అశిస్తూన్నామన్నారు

సంఘ కార్యదర్శి బొమ్మకంటి పాంబతిశాస్త్రిగారి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

'నీతినీ, ఆత్మత్యాగాన్ని అలవర్చుకోవాలి'

విద్యార్థుల భాషాభివర్ధనీ సభలో సాంబమూర్తిగారి ఉద్బోధ

మదరాసు ఫిబ్రవరి 10 కలవల కన్నన్ శ్రేష్ఠిగారి హైస్కూలు (పెరంబూర్) ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజమువారి పదిమంది ఆంధ్రభాషా వారధులహోత్సవములు నిన్న టి నుండి ప్రారంభమయ్యాయి.

"ఆంధ్రరాష్ట్రమునకు నీతి, ప్రేమ సత్యిమను, అహింసపునాది కొనలందుకలకు మీరు ఆత్మశక్తిని నైతికబలమును చేకూర్చుకోవాలి" అని శ్రీ బులుసు పాంబమూర్తిగారు ఉత్సవములను ప్రారంభిస్తూ విద్యార్థులకు హితవు ఇచ్చారు

ప్రాగ్దాసాంతరం శ్రీ ఎస్ వి సుబ్రహ్మణ్యమిశ్రాత్రిగారు పత్యులకు వ్యాఖ్యానమిచ్చారు

శ్రీ పాంబమూర్తిగారు ప్రసంగంలో ఇంకా ఇల్లాచెప్పారు ప్రస్తుతం ప్రపంచంలో అమెరికాకు రష్యాకు యుద్ధంజరిగేటట్లు కనబడుతోంది కొరియాలో యుద్ధము జరుగుతూనే వుంది ఈ యుద్ధంలోజరిగే హింసహత్యకు అంతంలేకుండావుంది ఈ యుద్ధము ఏ పరిణామం పొందుతుందో చెప్పలేము

మనిది ఆధ్యాత్మిక చింతగల దేశం కనుక మూడ ఆత్మశక్తిని, బ్రహ్మశక్తిని పెంపొందించుకోవాలి "ఓం కారజపము చేసే అని లభిస్తాయి. బ్రహ్మశక్తి ఆత్మశక్తి పర్యాయ పదాలు శ్రీ పాట్టి శ్రీరాములు ఆత్మశక్తి బ్రహ్మశక్తి కలవనిపి అయిన ధైర్య స్థైర్యములు చాల గొప్పవి శ్రీరాములు ఆత్మశక్తియందు విశ్వాసంగల

చైనాపై నౌకాదిగ్బంధం ప్రయోగించాలనే ప్రసక్తి

ఐసెన్ హోవర్ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని అలెగ్జాండర్ వైలీ ప్రకటన

వాషింగ్టన్ ఫిబ్రవరి 10: చైనా కోస్తాకు దిగ్బంధం విధించే విషయమై ఐసెన్‌హోవర్ ఇంకా ఎట్టి నిర్ణయము చేయలేదని అమెరికా సెనేట్ విదేశ వ్యవహారాల సంఘ అధ్యక్షుడు అలెగ్జాండర్ వైలీ అన్నారు

ఈ సంఘం నేడు గంటన్నర సేపు డల్లెస్, స్టాసన్‌లతో అంతరంగిక సమావేశం జరిపింది అనంతరం వైలీ పత్రికా విలేఖరులకు ఈ విషయం తెలిపారు

వైలీ విల్లడించక పోయినా ఈ విషయం డల్లెస్ కొప్పులుంటాడనే వూహింపబడుతోంది వైలీ ఇల్లా అన్నారు: జాతుటుకు నేను మనం (చైనాతో) యుద్ధం చేస్తున్నట్టే భావిస్తున్నాను యుద్ధంలో విజయార్థం అనుసరించాలో నిశ్చయించవలసింది సర్వసేనాని దిగ్బంధం గురించి ఇంతవరకూ ఎట్టి నిర్ణయము జరగలేదని మాకు హామీ ఇవ్వబడింది

'ఆయుధాల సప్లయి అధికం చేయాలి'

ఫార్మోజాలోని జాతీయ చైనా ప్రభుత్వానికి అయుధాల సప్లయి అధికం చేయాలని రిపబ్లికన్ పార్టీకి చెందిన ఒక సెనేటరు అమెరికా రక్షణ శాఖను అర్థించాడు ఈ సప్లయి చాలా పెంచబడిందని అతడన్నాడు

ఈ విషయంగురించి తాను సైనిక విద్యార్థ్యక్షుడు జనరల్ బ్రాడ్లీతో వ్యవహరిస్తానని వైలీ అన్నారు. కమ్యూనిస్టులకు సహాయ నౌకాదళ ఉపసంహారంకంటే జాతీయ చైనాసేనలకు యుద్ధ పరికరాలు అధికంగా అందుతున్నాయన్న వార్త ఎక్కువ ఆందోళన కలిగిస్తుంది అన్నాడు.

దిగ్బంధం ఏర్పాటు చేయడం తమకిష్టమేనని, అయితే, ఇప్పటున్న మిత్రపక్షాలతో కలసి అవకాశాలన్నీ మిని యోగించుకొని చూసినాని అమెరికా అటువంటి పనికి పూనుకోదని తమ నమ్మకమనీ టాఫ్ అన్నాడు చైనాకాధికారులు సాధ్యమని తలిచేటట్లయితే, అమెరికా అనరాతో జాతీయసేనలు నడిగడ్డపై దండయాత్ర ప్రారంభించాలని తమ అభిమతి మన్నారు

దిగ్బంధం విధించేముందు సమితిలో ఒప్పందాలు చేసుకోవాలని కెఫావర్ అన్నాడు మీ అంతట మీరే దిగ్బంధం విధిస్తే, అది యుద్ధానికి దారితీస్తే అందులోనూ మీరు ఏకాకులౌతారు అని ఆయన అన్నారు

దిగ్బంధం అవసరమని అమెరికా పట్టుబట్టేటట్లయితే బ్రిటను తెంచుకుపోదనే తమ అభిప్రాయమని సాయుధ బలగాలసంఘ పక్షుడు లెస్టర్ హంట్ అన్నాడు అది వారికి సన్నిహితమైన కాలంతో అందుకు వారు తోడ్పడక పోవచ్చు

కాని అది కారణంగా వారు మన నుంచి విడిపోలేరనే నా విశ్వాసం అని ఆయనన్నారు సమితి సమ్మతి పొందితే దిగ్బంధాన్ని అమెరికా ఒంటరిగానే అమలుజరపవలసివుంటుంది హౌస్ మేజర్ ఫెర్గూసన్ అన్నాడు

అటంబాంబు వేస్తామని చైనాను భయపెట్టాలట

"కొరియా యుద్ధాన్ని ముగించండి లేదా సంపూర్ణ నౌకాదిగ్బంధాన్నీ, అటంబాంబులతో ఊ పెద పట్టణాలన్నిటి విధ్వంసాన్ని ఎదుర్కోవడానికి సిద్ధపడండి' అని చైనాకు అంత్యసందేశం ఇవ్వాలని వీనియర్ అధికారబలగాందరు ఐసెన్‌హోవర్‌ను కోరుతున్నారని 'న్యూ యార్క్ డెయిలీ న్యూస్' ప్రకటించింది ఈ సమాచారం మరొక వర్గంలోనూ ధృవపరచబడలేదు

పోర్చుగీసు వలస అయిన మకావోలోని ప్రజలకు, అక్కడికి అన్నయంగా 80 మైళ్ళలోవున్న వాక్ షాన్ ఖుంగ్ టావ్ దీవిలోనుంచి తరిమేస్తే బుట్టు నివసించటంతో, చైనా కమ్యూనిస్టులకూ జాతీయ వాదులకూ సముద్ర యుద్ధం జరిగిందని వదంతి పుట్టింది కాని ఇది గృహవసతిలేక మకావోలోని ఒక పరిశీలకుడు తాను ఎలిక్టాప్ ద్వారా యుద్ధం దూరాడనీ, ఒక పాయుధవాక ముంచి చేయబడిందనీ చెప్పారు. మరికొందరు జావలు తగనీ, వాటలో ఒకటి రెండు జావలు వాడువలనీ అన్నారు మరొకరు సంఘర్షణ కమ్యూనిస్టుగ స్త్రీ లోటలూ జాతీయ గెరిల్లాల పాయుధ నావలకూ జరిగిందన్నారు

దిగ్బంధ ప్రతిపాదన బ్రిటన్ దృక్పథం

లార్డ్స్ సభలో రీడింగ్ వివరణ

లండన్, ఫిబ్రవరి 10 కమ్యూనిస్టు చైనాకు దిగ్బంధం విధించే ప్రతిపాదనపై బ్రిటన్ 'అందోళనతో' పరిశీలించవలసి వుంటుందని విదేశాంగ శాఖ సంయుక్త పార్లమెంటరీ కార్యదర్శి లార్డ్ రీడింగ్ నేడు లార్డ్స్ సభలో అన్నారు కొరియాలో శత్రుత్వాలను సర్వత్రా సమయింప చేయటానికి అది తోడ్పడదనే తమ అభిప్రాయమని ఆయన అన్నారు

దిగ్బంధం విధించాలనే ఆలోచన వున్నట్లు వచ్చినవార్తను మీరు నమ్మడం లేదా అని లార్డ్ శాంక్టాట్ (లేబర్) అడిగారు లార్డు ఎలిజాబెత్ (కన్జర్వేటివ్) కమ్యూనిస్టు చైనాతో రబ్బరు బియ్యం మార్పిడి ఒడంబడిక చేసుకొన్న సింహళం ఈ విషయమై చాలా ఆందోళన పడుతున్నదనీ జాతీయ చైనా నౌకల నుంచి బ్రిటిష్ ఓడలకుంటే రక్షణ సింహళ ఓడలకు కూడా వుంటుందా అని అన్నారు

లార్డు రీడింగ్ సమాధానమిస్తూ ఆ సిద్ధాంతాలు వర్తిస్తాయనే తమ ఊహ అన్నారు వాటికి ఫార్మోజా నుంచే కాక, పడిగడ్డనుంచి కూడా రక్షణ వుంటుందన్నారు

హాంకాంగ్‌నూ, చైనాతోనూ బ్రిటన్ జరిపే వర్తకపు వ్యాపారంలో ఎట్టిజోక్యాన్ని సహించమని ప్రకటించాలని లార్డు ఎలిజాబెత్ సూచించగా ప్రస్తుతం అట్టి ప్రకటన చేయవలసిన అవసరంఏమీ కనిపించడం లేదని లార్డ్ రీడింగ్ అన్నారు

చాంకైషేక్‌కు అధిక్షేపణ

బ్రిటిషుఓడల విషయంలో జాతీయ చైనా నౌకాదళం ఏమైనా జోక్యం చేసుకొంటే చాంకైషేక్‌కు అధిక్షేపణ తెలుపవలసిందని ప్రభుత్వం పార్లమెంటులోని తమ ప్రతినిధికి ఉత్తరువులు ఇచ్చిందని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు తెలియచేశారు సెప్టెంబరులో తమ ఓడ కొకదానిని అటకాయించినందుకు జాతీయ చైనా కు బ్రిటన్ ఇటీవల అధిక్షేపణ తెలిపిందని కూడా ఆయనన్నారు ఈ విషయపై బ్రిటిషుప్రభుత్వ అభిప్రాయాలు అమెరికా ప్రభుత్వానికి తెలుపుబడినీ, తమ ప్రతినిధికిచ్చిన ఉత్తరువులు కాలువెల్లు దేశాలన్నిటి ఓడలకు వర్తిస్తాయనీ ఆయనన్నారు

దక్షిణకొరియా నౌకాదళ విస్తరణ

పూసాన్, ఫిబ్రవరి 10 దక్షిణ కొరియా నౌకాదళ విస్తరణను గురించి సప్తమ నౌకాదళ సేనానితో తాను చర్చించినట్లు దక్షిణ నౌకా దళాధిపతి అడ్మిరల్ పూన్ కాయ్ యిల్ అన్నాడు సప్తమ దళంలోని అధికభాగం చైనాకోస్తా దిగ్బంధానికి పోయి వస్తుంది ఈ విస్తరణ అవసరమని ఆయన అన్నాడు

కొరియా కోస్తాలో మందు గనులు

హాంకాంగ్ ఫిబ్రవరి 10 ఉత్తర కొరియా నౌకాదళం కొరియా కోస్తా చుట్టూరా మందుగనులు నాటిందని వస్తే చైనా వార్తాసంస్థ ప్రకటించింది గత సవంబరులో ఈ గనులవల్ల రెండు జాలలో సమిధిని రెండు ఓడలు మునిగి పోయాయట

చైనా దక్షిణకోస్తాలో దుర్భేద్య రక్షణలు

పెకింగురేడియో ప్రకటన

హాంగ్ కాంగ్, ఫిబ్రవరి 10: చైనా ప్రభుత్వం తన కోస్తారక్షణ శ్రేణులను దుర్భేద్యంగా చేసుకొంటున్నదని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది

'శత్రువు చైనా పడిగడ్డపైగానీ తీరంలోని దీవులపైగానీ దాడి చేయ ప్రయత్నిస్తే సముద్రంలో ముంచివేస్తాం' అని కూడా ఆ రేడియో ప్రకటించింది

పెద్దయెత్తున దీర్ఘయుద్ధానికి సిద్ధపడాలి'

ఇక్కడ మరింత మెలకువతో, పెద యెత్తున దీర్ఘయుద్ధానికి తీవ్ర ప్రయత్నాలు జరపాలని ఉత్తరకొరియా రక్షణమంత్రి అన్నట్లుకూడా ఆ రేడియో ప్రకటించింది ఉత్తర కొరియా రిపబ్లిక్ పందను వార్షికోత్సవ సందర్భంలో ఆయన హ్యోన్గ్యాంగ్‌లో ఉత్తరకొరియా సైన్యం ఇప్పుడు 'అజేయమైన బలగం' అన్నారట అమెరికాసేనలు కనుక మరో సైనిక సాహసానికి కాళ్ళనికి దిగారంటే కొరియా తిరుగులేని దెబ్బ కొట్టగలదన్నారట

సింగపూర్‌లోని నూరు పైచిలుకు చైనావారి సంఘాలూ క్లబ్బులూ కమ్యూనిస్టుచైనాతో పోరాటానికి పూర్తి మద్దతు తెలుపుతూ చాంకైషేకుకీ, ఐసెన్‌హోవరుకీ శుభాలు పంపారు.



నకల సైనిక మర్యాదలతో పెద్ద ఊరేగింపుతో పాలంకృత ఆయుధశకట మీద మంగళవారంనాడు మహాప్రస్థానం బయలుదేరిన శ్రీ యస్ గోపాలస్వామి అయ్యంగారి భౌతికదేహం

'ఉపజ్ఞ, దూరదృష్టిగల సమర్థుడు'

గోపాలస్వామి అయ్యంగార్ మృతికి రాధాకృష్ణన్ సంతాపం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 శ్రీ గోపాలస్వామి అయ్యంగారి మృతిపట్ల సంతాపం వెలిబుచ్చుతూ ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఈ విధంగా ఒక ప్రకటన చేశారు —

శ్రీ గోపాలస్వామి అయ్యంగారితో 40 ఏళ్లనుంచీ నాకు పరిచయం వుంది జీవితంలో ఆయన సాధించిన పురోగమనం ఆయన చరిత్ర ఎవరికీ నా ఆశ్చర్యం కలిపక మానవు ఆయన తాను చేపట్టిన ప్రతిపదిని కూడా ఎంతో సమర్థతతో అత్యద్భుతంగా నిర్వహించారు ఒక్కమాటన్నీ అనుపరించి పట్టుదలతో పనిపాగించటం, నిష్పక్షపాతం ఇవి ఆయనలోని ముఖ్యలక్షణాలు స్వాతంత్ర్యానంతరం పరిపక్వమైన ఆయన ఉపజ్ఞా వ్యుత్పత్తులూ ఆయన దూరదృష్టీ ఆయన అరిపాలనానుభవం జీవితానికి ఎంతగా అక్కరకు వచ్చాయో చెప్పలేనమన అగ్రగాయకులలో ఒకరు మరణించినందుకు జీకయంపడుతూ ఈవాడు దుఃఖపడుతున్నాను వుంది

కాంగ్రెసువార్టీ తీర్మానం

పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ సభ్యులు తమ ఉపనాయకుడైన శ్రీ గోపాలస్వామి అయ్యంగారి మరణం పట్ల దుఃఖం వెలిబుచ్చుతూ ఈ విధంగా ఒక తీర్మానం చేశారు

కాంగ్రెసు పార్లమెంటరీ ఉపనాయకుడున్ను స్టేట్స్‌మాన్‌ను సభాధ్యక్షుడున్ను అయిన శ్రీ ఎస్ గోపాలస్వామిఅయ్యంగారి మరణవార్త కాంగ్రెసుపార్టీకి చెప్పలేని సంతాపాన్ని కలించింది భారతదేశానికి అనేక క్లిష్టసమయాలలో అంతర్జాతీయ రాజకీయరంగంలో ఆయన పలహా సంప్రదింపులే తరణోపాయాలుగా వుంటూ వచ్చాయి భారతదేశం ఒక మేటి రాజకీయవేత్తను కోలుపోయింది"

ఆచార్య కృపలానీగారు ఈవిధంగా ప్రకటించారు శ్రీ గోపాలస్వామి అయ్యంగారు అనుభవశాలియైన గొప్ప పరిపాలనాదిక్కారుడు అజాతశత్రువుగా వుంటున్నారు తనవిధి భాధ్యతలను ఆయన ఒక్కతీరుగా కూడా నిర్వహించలేదు స్వాతంత్ర్యోద్యమంలో స్వయంగా పాల్గొనకపోయినా, స్వాతంత్ర్యానంతరం కాంగ్రెసు ప్రభుత్వానికి తన సర్వస్వాన్ని ధారపోసినవాడు

కేవలం స్వయంకృషివల్ల తెలివితేటల వల్ల మహోన్నతమైన పదవులను అందుకున్న ప్రతిభాశాలి

బ్రిటిష్ ప్రభుత్వ సందేశం

రక్షణశాఖా మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారి మృతిపట్ల సంతాపం వెలిబుచ్చుతూ బ్రిటిషుప్రభుత్వం భారత ప్రభుత్వానికి ఒక సందేశం పంపించింది

జయకర్‌గారి సంతాపం

గోపాలస్వామి అయ్యంగారి మరణవార్త నాకు అతిసంతాపకరంగా అయింది పర్యవేక్షణ కమిటీలో ఆయన చేసిన కృషి కాశ్మీరు దివాకాగాన, అతిస్వాతి

ధర్మవరం దొమ్మీ కేసు సాక్షుల విచారణ ముగింపు

నేరం చెయ్యలేదని ముద్దాయిల వాజ్మూలం

అనంతపురం, ఫిబ్రవరి 9 ధర్మవరం దొమ్మీకేసుకు సంబంధించిన ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణ, ప్రతివాదుల విచారణ అనంతపురం జిల్లా సెషన్సుజడ్జి శ్రీ డి ఆర్ వెంకటేశయ్యగారి కోర్టులో పూర్తయింది శ్రీ జి వెంకటరెడ్డి, ఆయన కోడలు విదర్భ, మరి 17మంది ఈ కేసులో విచారించబడుతున్నారు

సర్కిల్ ఇన్‌స్పెక్టరు సాక్ష్యం

ఈ అభియోగ విచారణ సందర్భంలో ప్రాసిక్యూషన్ సాక్షులలో చివరి సాక్షిగా విచారించబడిన సర్కిల్ ఇన్‌స్పెక్టరు జనాబ్ షేక్ ఇబ్రహీంగారు ఈ సంఘటన జరిగినవాడు తెల్లవారుఝామున 8 గంటలకు ఈ సంగతి తెలిసిందనీ, డాక్టరు గారితో సహా ఈ సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లగా 1వ పి డబ్ల్యు పరిస్థితి చాలా ప్రమాదకరంగా వున్నదనీ, పార్టీ మట్టూరు గుమిగూడిన జనాన్ని పంపించివేసి, ఫిర్యాదుదారులు చేసుకుని, తుతిగాత్రులను అస్పత్రికి పంపించి, అక్కడనే మరణవాజ్మూలం తీసికొన్నట్లు తన సాక్ష్యంలో వివరించారు. ఈ సంఘటన జరిగిన స్థలాన్ని ఆయన తన సాక్ష్యంలో అభివర్ణించి ఉదయం పదిన్నర గంటలవరకు అక్కడనుంచి పరిశీలించినట్లు కూడా ఆయన చెప్పారు ముద్దాయిల గ్రామానికి తాను వెళ్లగా వారక్కడ కనిపించలేదనీ ఈ కేసుకు సంబంధించిన సెక్షన్ 6-8 52వ శ్రీ ఎ వెంకట్రామన్ గారిని తాను అజమాయిషీ చేసిన సందర్భంలో బయటపడ్డ ఒకబాలుడ ద్వారా బయల్పడిందని జనాబ్ ఇబ్రహీం సాహెబ్ గారన్నారు ఈ అరెస్టు తేదీ జాతికే ఎ 1 ని అరెస్టు చేశామన్నారు 10 8-52 వ మూల్యవంతంలో శ్రీ వి చెన్నప్పగారిని విచారించానని 23 & 52 వ అధ్యాయమును పోట్లమరిలో అరెస్టు చేశానని ఆయన తన సాక్ష్యంలో అన్నాడు 23 & 52 వ అధ్యాయం నేరం ఒప్పుకొంటూ యిచ్చిన వాజ్మూలం తీసుకొని సాక్ష్యల వల్లగా సత్యనారాయణ చెట్టిగారిద్దరి బంగారు దొరికిందన్నారు

ఈ వాక్షీ క్రాసు పరీక్ష రెండు రోజులపైగా జరిగింది సుమారు 7 సంవత్సరాలనుంచీ తాను సర్కిల్‌లో వుంటున్నానని ఈ కేసు ఈ ప్రాంతంలో చాలా భయాందోళనలు కలిగించిందనీ నేరం జరిగిన వోటికి మొదట తాను వెళ్లినప్పుడు ఆ యింటికి సంబంధించిన శ్రీ రెడ్డియా తనకు కనిపించలేదని కూడా ఆయన వివరించారు

ముద్దాయిల వాజ్మూలం

ముద్దాయిలందరు క్రింది కోర్టులో లాగానే వాజ్మూలాలు ఇస్తూ పి డబ్ల్యు 1 కు తమకూ కల వైరంవల్ల ఈ అభియోగాలన్నీ కనిపించబడినవన్నారు వారివాజ్మూలాలు రికార్డు చేయబడినవి

—(ఎ 3) శ్రీ జి వెంకటరెడ్డిగారు ఫిబ్రవరి 10 వ తేదీన తాను గంగిరెడ్డిపల్లిలో వున్నానని తన తల్లిదండ్రులతో వచ్చినట్లు తాను పోలీసులకు తెలిపాడని ఆరాత్రి అక్కడే వుండి మర్నాడు అనంతపురం వచ్చారు న్నారు

(ఎ 2) శ్రీజి లింగారెడ్డిగారు ఈ సంఘటన జరిగిన వాడు తాను అనంతపురంలో తనపిని మా వ్యవహారాలు చూసుకొంటున్నట్లు చెప్పారు

(ఎ 8) శ్రీ జి నారాయణరెడ్డిగారు ఆ వేళ గంగిరెడ్డిపురంలో జరిగిన పెండ్లిలో తాను వున్నానన్నారు

ప్రతివాదుల సాక్ష్యవిచారణ

మద్రాసులోని ఆడిసెంటు అకౌంటెంట్ కంట్రోలర్ సహోద్యోగి శ్రీ పి ఆదినారాయణరెడ్డిగారు ప్రతివాదుల తరఫున మొదటి సాక్షిగా విచారించబడ్డారు

తన ఆఫీసుగారి ఇదను పనూర్తెలను గంగిరెడ్డిపల్లిలో దిగబెట్టే నిమిత్తం ఫిబ్రవరి 9 వ తేదీరాత్రి మద్రాసు నుంచి తాను శ్రీ జి వెంకటరెడ్డిగారితో బయలుదేరి మర్నాటి వుదయం కాడిపత్రి చేరామని అతనివారి గంగిరెడ్డి పల్లిమీద తిరుపాడయి పోయి పందువల్ల ఫిబ్రవరి 11 వ తేదినమధ్యాహ్నమే అనంతపురం తిరిగి రాగలిగామనీ ఆయన తన సాక్ష్యంలో చెప్పాడు

తమ ఆఫీసుగారికి ఎ 1 కు మంచి స్నేహమనీ, ఎ 1 కు గంగిరెడ్డిపల్లిలో పనేమీ లేదనీ, తప్పు జెడిపోయినందువల్ల తాను గంగిరెడ్డిపల్లిలో ఆగిపోయి పట్లుకి వ ఆ ఫీ సు కు తెలియపరచలేదనీ ఆయన క్రాసు పరీక్షలో అన్నాడు

ఆ తరువాత అనంతపురం జిల్లా బోర్డు వుపాధ్యక్షులు శ్రీ ఎ చిదంబర రెడ్డిగారిని విచారించారు ఫిబ్రవరి 10 వ తేదీన తాను శ్రీ వెంకటరెడ్డిగారింటివద్ద విచారించగా ఆయన వూళ్లో లేరని చెప్పారని ఆయన అన్నాడు సుమారు 15 సంవత్సరాలనుంచీ శ్రీ వెంకటరెడ్డిగారితో తనకు స్నేహమనీ ఎన్నికలలో ఆయన తరఫున తాను ప్రచారంచేశానని శ్రీ చిదంబరరెడ్డిగారు క్రాసుపరీక్షలో చెప్పారు

ఆ వేళ అర్ధరాత్రివరకు ఎంతో సినిమావ్యవహారాలను గురించి తాను కూట్లాడుతున్నట్లు రఘువాన్ టాకీస్‌లో ఒకభాగస్థుడు శ్రీ ఘంటప్పశాస్త్రిగారు తమ సాక్ష్యంలో చెప్పారు ఫిబ్రవరి 20 21, 22 తేదీలలో గంటాపురం వెళ్లి తాను హాజరయినానని, ఎ 8 వి తాను అక్కడ చూచానని శ్రీ వి పెద్దన్న అనే న్యాయవాది సాక్ష్యమిచ్చారు 22 వ తేదీ కూడా ఆయన ఆ వూళ్లోనే వున్నట్లు ఆయన డయరీలో వ్రాయలేదు

నా సాయంత్రం అనే భోజ గ్రాఫరు, పాలకొండరాయుడు మరికొందరు సాక్షులు కూడా విచారించబడినారు (స్వ వి)

దూరప్రాచ్య పరిణామాల పట్ల భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతున్నది

యుద్ధ విస్తరణ ప్రమాదాన్ని అరికట్టాలని అధ్యక్షుని హెచ్చరిక

"ప్రజాస్వామ్య మనుగడకు శాంతి ముఖ్యం"

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఈవేళ యిక్కడ పార్లమెంటు బడ్జెట్ ఉభయసభల సమావేశాన్ని ప్రారంభిస్తూ దూరప్రాచ్య పరిస్థితిని గురించి భారత ప్రభుత్వం చాలా ఆందోళన పడుతున్నట్లు వ్యక్తంచేశారు "దూరప్రాచ్యాన్ని గురించి యిటీవల కొందరు చేసిన ప్రకటనలు కొరియా యుద్ధ విస్తరణకు దారితీయగల ప్రమాదం వుంది ఈ ప్రకటనలవల్ల ప్రపంచం అంతటా ప్రజల మనస్సులు భయాకులితాలైపోయాయి" అని పేర్కొంటూ ఆ ప్రభుత్వంగూడా ఈ పరిణామాన్ని చూచి ఎంతో ఆందోళనపడుతోంది కొరియా యుద్ధం ఇప్పటికే అశేష జనక్షయానికీ చెప్పరాని విపత్తులకీ కారణభూతం అయింది ఇట్టి తీయుద్ధాన్ని విస్తరింప చేయడానికి జరిగే ప్రయత్నాలన్నీ సకాలంలో అరికట్టబడగలవని ఆశిస్తున్నాను కొరియా సమస్య ఆదిగాగల వివిధ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించటం ఎట్లాగా అని ప్రతివ్యక్తి ప్రతిజాతీ ఆలోచించి మార్గాన్వేషణ చేయగలదని ఆశిస్తున్నాను నా ప్రభుత్వం కూడా ఈ లక్ష్యాన్ని సాధించడానికి తన సర్వశక్తులూ ధారపోస్తుంది ఏ ఒక రాజకీయ కూటమితోగాని చేరకుండా, అన్ని దేశాలతో స్నేహపూర్వకమైన సంబంధం కొనసాగిస్తుంది ప్రతిసమస్యను శాంతియుతంగా పరిష్కరించటం అనేది ప్రజాస్వామ్య దేశమైన ఇండియాకు సహజలక్షణం ప్రపంచంలో ప్రజాస్వామ్యం చేయాని పటిష్టపరచటానికి శాంతి సామరస్య వాతావరణం ఇండియాలోనే కాక సార్వత్రికంగా వ్యాపించాలి

విశ్వరాజ్యసమితి సర్వసభ్య సభ తీర్మానాలలో సహకారమై ఈ ప్రధాన సమస్యలను దర్శిస్తుంది ప్రపంచంలో శాంతి ఉంటుందో లేక యుద్ధంవస్తుందో ఈ అంశం మీద తేలిపోతుంది అక్కడ సహకారమే అగ్రరాజ్యాల ప్రతినిధులు సమాధాన పూర్వకమయిన మనస్సుతో అక్కడ కూడి, సమితి ప్రణాళికలో చెప్పిన ఆశయాల సాధనకు పాటుపడగలవని హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను"

జమ్మూ ఉద్యమాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఈ వుద్యమాన్ని పట్టి అపప్రయోగపరచడి గాను విపరీతమైనదిగాను అభ్యర్థుడు వర్ణించారు ఈ వుద్యమం త్వరలో విరమింపబడగలదని విశ్వసిస్తున్నాను ఇండియాలో అంతర్భాగంగా కాశ్మీర్ సంస్థానం అభ్యుదయాన్ని పొందగలందులకై సంస్థాన ప్రజలు హృదయపూర్వకంగా తోడ్పడగలదని విశ్వసిస్తున్నాను జమ్మూ ప్రజలకు ఏవైనా కష్టనష్టాలు వుంటే వాటిని విచారించి తొలగించడానికి ప్రభుత్వం సర్వథా ప్రయత్నిస్తుంది

దేశంలో సర్వతోముఖాభివృద్ధి

భారతదేశ పరిస్థితులను ప్రస్తావిస్తూ రాష్ట్రపతి ఈ విధంగా వివరించారు

"మన తొలిదినాల భారతదేశ పరిస్థితిని గమనిస్తే అన్నింటిలోనూ సర్వతోముఖ మయిన అభివృద్ధి కనిపిస్తున్నది ఆ అభివృద్ధిపథం శీఘ్ర గతిలో పయనించబడుతున్నది అయితే మనం పెటుకున్న లక్ష్యాలను సాధించటానికి ఇంకా ఎక్కువ ప్రయత్నాలను నిరంతరం చేయవలసి ఉంటుంది అభివృద్ధి ని ఇంకా త్వరగా సాధించవలసి వుంటుంది దేశంలో ప్రజలందరూ భాగస్వాములుగా దేశ సంపదలనూ, సౌభాగ్యతలనూకూడా ఎంచుకుంటూఉంటే శ్రేయోరాజ్యాన్ని స్థాపించాలని మనం ఉద్దేశిస్తున్నాము

అందరితో స్నేహం

ప్రపంచ దేశాలన్నిటితోనూ స్నేహంగానూ శాంతియుతంగానూ ఉండాలన్న విధానాన్ని అనుసరించటానికి మనం ప్రయత్నిస్తున్నామన్న సంగతి అందరికీ తెలిసే ఉన్నదే పత్రికలు, ఆకాశవాణియా ప్రాంతాలలోని పరిపరదేశాలన్నిటిలోనూ భారతదేశ సంబంధాలు చాలా స్నేహపూరితంగానూ, పన్నిహితంగానూ ఉన్నవి దురదృష్టవశాత్తూ పాకిస్థాన్‌తో ఇంతవరకు కొంచం పరిగా లేకుండాఉన్న మన సంబంధాలు కూడా ఇటీవల కొంతవరకు బాగుపడినవి ఆ బాగుపడటమన్నది అంత వేగంగా లేకపోయినప్పటికీ, కొంతానికి అటువంటి మార్పు వచ్చినందుకే మేము సంతోషిస్తున్నాము

ప్రథమ భారత పార్లమెంటుగా మీరు మీ పనిచేసియిచ్చినప్పుడు నేను ప్రసంగించి 9 నెలలు అయినది ఈ వ్యవధిలో పారిశ్రామికంగానూ వ్యవసాయంలోనూ ఎంతో అభివృద్ధి కొనసాగుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుజరపటానికి తగిన పంచవర్షప్రణాళికనూ కూడా ఖాయపరచటం పూర్తి అయింది ఎన్నో జాతిసమస్యలు, జాతిసమస్యలు తిలమొత్తుతివికసనశక్తిక్షామ ముందుగా మనదేశాలు ఎదురుగత్తుతివికసనశక్తినూ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చటమన్నది అంతి సులభమయిన విషయంకాదు కాని మన దేశపుశక్తిలో విశ్వాసంతో, మన ప్రజలు మనం పెట్టుకున్న లక్ష్యంవైపు పయనిస్తున్నారన్న నిబ్బరంతో ఇక్కడ సమావేశమయినారు

మన జాతీయుల వివేకం, అనుభవం ఎంతో అవసరమయిన యీ సమయంలోనే మన వృద్ధరాజకీయ నేతలలో ప్రముఖుడూ, సమర్థుడూఅయిన ఎస్ గోపాలస్వామి అయ్యంగారు కాలధర్మం చెందటం పెద్దదురదృష్టం ఆయనమరణం దేశానికీ, మనఅందరికీ కూడా పెద్దలోటు

జాతిపీడనను ప్రపంచం సహించదు

దక్షిణాఫ్రికాలో జాతివివక్షతను ప్రతిఘటిస్తూ జరుగుతున్న ఉద్యమాన్నీ తూర్పు ఆఫ్రికాలో జరుగుతున్న జాతి సంఘర్షణలను గురించి ఆయన ప్రస్తావిస్తూ ఈ విధంగా హెచ్చరించారు:

"ఒకజాతి మరొక జాతిపై అధికారం సాగించటం, జాతులమధ్య వివక్షతను పాటించటం అనే విషయాలను ప్రస్తుత ప్రపంచంలో సహించారని తెలుసుకోలేనివారు ఇంకా చాలా మంది ఉన్నారు ఆ విపత్తులు, ప్రాబల్యాలను ఇంకా అనుసరించటానికి ప్రయత్నాలుచేస్తే అవి వినాశనానికి దారితీయక మానవు దక్షిణాఫ్రికాలో జాత్యహంకారం పూర్తిగా నిర్మూలించి ప్రభుత్వ సర్వశక్తులతోనూ అమలు జరపబడుతున్నది ఈ సమస్యను పరిష్కరించటానికి విశ్వరాజ్య సమితి చేస్తున్న ప్రయత్నాలన్నిటినీ దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఉపేక్షిస్తున్నది ఎంతో శాంతియుతంగానూ, ఎంతో నిశ్చయంగానూ జరుగుతున్న ప్రతిఘటనోద్యమాన్ని ప్రభుత్వం అణచివేస్తున్నది

తూర్పు ఆఫ్రికాలో కూడా జాతి సంఘర్షణ వ్యాపించిఉన్నది ప్రజలకు తృప్తికరంగా దానిని పరిష్కరించకపోతే ఆఫ్రికా ఖండంలో విశాల భూభాగాలన్నిటికీ ఈ సంఘర్షణ వ్యాపించే ప్రమాదం ఉన్నది"

కొత్త బిల్లులు

ఈ పార్లమెంటులో కాబోయే బిల్లులను గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి ప్రజాప్రాతినిధ్యచట్ట సవరణ బిల్లు, గృహనిర్మాణ కార్యక్రమబిల్లు, కనీస వేతనాలచట్ట సవరణబిల్లు భారతీయ టారిఫ్‌చట్ట సవరణ బిల్లులను పేర్కొన్నారు

అధ్యక్షుని ప్రసంగంలోని మరికొన్ని అంశాలు -

పంచవర్ష ప్రణాళిక

దేశంలో ప్రారంభించబడిన 55 కమ్యూనిటీ ప్రాజెక్టులూ, పంచవర్ష ప్రణాళికా ప్రజలలో ఎంతో ఉత్సాహోత్పాదకాలను కలిగిస్తాయి ఇవి జయప్రదంగా నిర్వహించబడితే యవడానికి సుధినూదివలుగా దీనిని మేము పరిగణిస్తున్నాము

ఆర్థిక కమిషన్ -కమిషన్ నివేదికలను భారత ప్రభుత్వం అమోదించింది ప్రభుత్వం వీటిని అమలు జరపగలందులకై త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటుంది

ఆహార పరిస్థితి

భారత ప్రభుత్వం వద్ద ఈ సంవత్సరం ఆహారధాన్యాలు తగినంతగా నిల్వవున్నాయి సంవత్సర రారంభంలో ఈ మాత్రం ధాన్యం నిలవవుండడ యిదే మొదలు ముందు ముందు ఎట్టిప్రమాదం వచ్చినా ఎదుర్కోడానికి నిలువగా ప్రభుత్వం ఈ నిల్వలను యింకా వృద్ధి చేసి జాగ్రత్త పెట్టదలచింది.

విమాన స్కీములు

దేశంలోవున్న విమాన సర్వీసులన్నిటినీ ప్రభుత్వం స్వాధీన పరుచుకోడానికి నిశ్చయించింది స్వదేశంలో విమాన సర్వీసులను నడపడానికి ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సర్వీసు నడపడానికి మరొక కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది

నెల్లూరులో బంకుల లూటీ

నెల్లూరు, ఫిబ్రవరి 11 నేడు ఎట్టపగలు సుమారు 12 గంటలపుడు నెల్లూరుట్రంకురోడు గూడుగా బరిశెలు యీటెలు కత్తులతో సుమారు 80 మంది సు వేదారు పేటనుండి జాసులమిట్టమున్న స్యూటాకిన్ పాలెస్‌ని మీవరకు అడుచుచు అక్కడనున్న బంకులను లూటీచేసి అక్కడనుండి ట్రంకురోడులోకి ప్రవేశించి ఆచోటనుండే కాఫీహోటలులోని గాజులను పగులగొట్టి దారిని పోవు చున్న ఒక శ్రీ మీ డా కాటే చాలా గలభాజరిగింది కొందరు భయపడి అంగళ్ళను మూశారు ఒకరికి గాయాలు తగిలాయి

గుడివాడవద్ద దారిదోపిడి వివరాలు

గుడివాడ, ఫిబ్రవరి 11 : ఇక్కడికి సుమారు రెండుమైళ్ల దూరంలో నాగవరప్పాడు జన్మాష్టమిపురం గ్రామాల మధ్య బందరు రేవులూరురోడ్డు మీద కి వ తేదీ రాత్రి జరిగిన బందిపోటును గురించి అధికారిత్యా యిలా తెలుస్తున్నది

సుమారు 25 మంది పాయాణీకులు ఆరాత్రి రోడ

తూర్పు గోదావరిజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ

19 మంది సభ్యులతో కార్యవర్గం ఏర్పాటు

రాజమండ్రి, ఫిబ్రవరి 9 నిన్న మధ్యాహ్నము 3 గం॥ ఇచ్చట డాక్టరు దీక్షితులుగారి ఇంటివద్ద జరిగినతూర్పు గోదావరిజిల్లా ప్రజా సోషలిస్టు అడ్‌హాక్ కమిటీ సమావేశములో ఈ జిల్లా వారిని కార్యనిర్వాహక వర్గము కన్నుకొన్నారు పట్టణ తాలూకా కమిటీలను త్వరలో ఏర్పాటు చేయుటకు తీర్మానించారు శ్రీయుతులు పైడా వెంకటనారాయణ(అధ్యక్షులు) పడ్డి సుబ్బారావు (ప్రధాన కార్యదర్శి) మర్ల అప్పయ్యశాస్త్రి, సున్నా నారాయణరావు సహాయ కార్యదర్శులు పడింపల్లి రామభద్రరాజు యం యల్ ఏ (కోశాధిపతి) రాజా కాకర్ల పూడి రాజగోపాలవర్మరాజు యం యల్ ఏ కారం కాపన్నదొర యం యల్ ఏ అకుల బుల్లిస్వామి డాక్టర్ వి వి ఆర్ దీక్షితులు, వి యస్ శాస్త్రి, సుర్రాల సత్యేంద్రకృష్ణ - పిట్టల వెంకటేశ్వర్లు, జంగా సుబ్బారావు-తురగా పుట్టపోత్తం అల్లూరి నరసింహ సూర్య నారాయణరాజు-చాపలి వెంకటరావు-మూరిన వీరన్న చౌదరి-శ్రీమతి కేదునూరి శేషగిరమ్మ-శ్రీమతి చింతా పార్వతీ జివి గాన్లు స్వ వి

పెద్దాపురం తాలూకా కృషిక్‌పార్టీ సమావేశం

పెద్దాపురం, ఫిబ్రవరి 9: పెద్దాపురం తాలూకా కృషిక్ పార్టీవర్గాల అభిమానుల సమావేశం యీనెల 6వ తేదీన శ్రీ దల్లా అప్పారావుగారి అధ్యక్షతన శ్రీ వామాతుకూరి రిపబ్లిక్ హాలులో జరిగింది శ్రీ దల్లా అప్పారావు మద్రాసు శాసనసభ్యులు శ్రీ నీరుకొండ అప్పారావు, శ్రీయుతులు చినవీరభద్రరావు, జి చంద్రరావుగారలు సభికులనుద్దేశించారు తదనంతరం తాలూకా సంఘానికి అధ్యక్షులుగా శ్రీ తుమ్మలపల్లి రామకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ చినవీరభద్రరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు ఎం సుబ్బారావు, పోకల బుల్లబ్బాయిగారలు ఎన్నికయినారు మరికొంతమంది కార్యవర్గ సభ్యులను, పెద్దాపురం టవున్ కమిటీకి అధ్యక్షులుగా శ్రీ గొలిబ రామమూర్తి, ప్రధాన కార్యదర్శిగా బత్తయ్యగారిని ఎన్నుకున్నారు పట్టణకమిటీకి మరికొంతమంది కార్యవర్గసభ్యులనుకూడా యెన్నుకున్నారు

పెద్దాపురం తాలూకాను శిస్తురద్దు పరిచ ఇవ్వాలనిన కలెక్టరుగారి పథ్యిర్థినూ ఒక తీర్మానం పెద్దాపురంబద్ధ కీలేనదికి వంతెనకట్టించాలని తాలూకాలోని చెరువులు, కాలువలు మొదలయినవాటిని తక్షణం బాగు చేయించాలని చేరాకతీర్మానం చేశారు

గుంటూరుజిల్లా డెమోక్రటిక్ స్టూడెంట్సు యూనియన్ కొత్తకార్యవర్గం

తెనాలి, ఫిబ్రవరి 9: అమరజీవి శ్రీరాములుగారి ఆశయాల ప్రకారం బ్రిటిషు దీక్షకమునకు రాష్ట్రంగా మార్పాటు చేయబడడానికి కేంద్ర కార్యాచరణ సంఘంవారి కార్యక్రమాన్ని పూర్తిగా బలపరచాలనీ, క్షేత్రస్థాయిదాకా రద్దుకావడానికి ఆహర్నిశలు కృషిచెయ్యాలనీ ఈనెల 8వ తేదీన గుంటూరు టౌనుహాలులో శ్రీ డి వి బుచ్చిరావుగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గుంటూరు జిల్లా డెమోక్రటిక్ స్టూడెంట్సు యూనియన్ కార్యకర్తలు తీర్మానించారు

శ్రీ ఆర్ సుబ్బారావుగారిని అధ్యక్షులుగాను, హెచ్ ఆర్ సూర్యప్రకాశరావుగారిని కార్యదర్శి, కోశాధికారిగాను కె వారాయణరావుగారిని సహాయ కార్యదర్శిగాను, శ్రీయుతులు కె పిచ్చయ్య పి వెంకటేశ్వరరావు, జె వరహాలరావు, వై అమరయ్య జె రంగారావు ఎమ్ రామమోహనశర్మగారి కె ఆంజనేయశర్మగారలను కార్యవర్గ సభ్యులుగాను క్రొత్త సంవత్సరానికి ఎన్నుకున్నారు

రేపల్లె తాలూకా కో ఆపరేటివ్ యూనియన్

రేపల్లె ఫిబ్రవరి 9 రేపల్లెతాలూకా లోకల్ కో-ఆపరేటివ్ యూనియన్‌కు 7వ తేదీన ఎన్నికలు జరిగినవి పలగుడూడి నాగయ్యచౌదరిగారు అధ్యక్షులుగాను, మార్లరత్నంగారు కార్యదర్శిగాను, హామదుల్లా వరీపు కోశాధికారిగాను, పడ్డె వెంకటేశ్వర్లు, పేరెండ్ల రాజబాపయ్య, గుడిపాడి వెంకటసుబ్బారావు, పెదుకుపల్లి రామబ్రహ్మంగార్లు డైరెక్టరుగాను యెన్నికైనారు పడ్డె వెంకటేశ్వర్లుగారిని గుంటూరు జిల్లా సెంట్రల్ బ్యాంకు డైరెక్టరుగా ఎన్నుకొన్నారు (స్వ వి)

భీమవరంలో మరి రెండు మాతా శిశుసంరక్షణ కేంద్రాలు నెల కొల్పడానికి కౌన్సిలు నిర్ణయం

భీమవరం, ఫిబ్రవరి 10 భీమవరం పురపాలక సమితి అన్ని ముఖ్య వీధులలో విద్యుచ్ఛక్తి దీపాలు పెట్టాలనీ 3వ, 16వ వార్డులలో రెండు మాతాశిశుసంరక్షణ కేంద్రాలను అవసరమైన సిబ్బందితో యేర్పాటు చేయించాలనీ స్థైర్యక్ శ్రీ రామ వెంకట్రామయ్యగారి అధ్యక్షతన మొన్న జరిగిన సమావేశంలో స్థానిక పురపాలక సంఘంవారు తీర్మానించారు.

కాంగ్రెసును బలపరచండి

తెనాలిలో కొత్త రఘురామయ్య గారి విజ్ఞప్తి

తెనాలి, ఫిబ్రవరి 9 ఆంధ్రరాష్ట్రి యేర్పడినన్న ఈ సమయంలో ప్రజల రాజకీయ జీవితాన్ని పక్కమార్గాన పడింపక పోయినట్లయితే పెద్దప్రమాదం రావచ్చునని, రాష్ట్రంలో నేటి రాజకీయ పరిస్థితుల నెరిగి కాంగ్రెసును బలపరచడం ద్వారా ప్రజాస్వామిక పద్ధతులలో సుస్థిరమైన ఆంధ్ర రాష్ట్రం యేర్పడడానికి విజ్ఞులు వివిధ రాజకీయ పార్టీలవారు కృషి చెయ్యాలనీ ఈ నెల 7-వ తేదీన రిజర్వుబ్యాంకు సమావేశంలో ప్రసంగిస్తూ పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్యగారన్నారు సభకు శ్రీ ఎం భగవంతరావుగారు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ కె రఘురామయ్యగారింకా యిలా ప్రసంగించారు

"అమరజీవి శ్రీరాములుగారు అమరణ ప్రాయోపవేశం పూనక పూర్వమే ఆంధ్రరాష్ట్రి యేర్పడాలని ప్రధాని పండితి నెహ్రూ నిశ్చయించుకున్నారు ఆ విషయం గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బదులు ఉన్నతాధికారస్థాయిలో సమాలోచనలు అప్పటికే జరుగుతున్నవి భాషాధారక రాష్ట్రవిధిజనకు వ్యక్తిగతంగా పండితి నెహ్రూ సుముఖులుకారు అయితే ఆంధ్రరాష్ట్రం గురించి మాత్రం అయనకు ఖచ్చితమైన అభిప్రాయాలున్నవి అయన గొప్ప ప్రజాస్వామ్యవాది. ప్రజల అభిప్రాయాలపట్ల అయనకు చాలా గౌరవంకలదు

"నూతనాంధ్రరాష్ట్రి యేర్పడిన తరువాత అయిదేండ్లలోగా ఇరుగుపొరుగున గల తెలుగు ప్రాంతాలు ఆంధ్రరాష్ట్రంలో కలిసిపోగలవు. హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర అవతరించడం మన చిరకాల వాంఛితం నెరవేరగలదు విశాలాంధ్రకు హైదరాబాదు రాజధానిగా ఏర్పాటయ్యేవరకు అంటే సుమారు అయిదేండ్లవరకు మద్రాసే ఆంధ్రరాజధానిగా వుండాలి

"ఆంధ్రరాష్ట్రి బడ్జెటులో 5 కోట్ల రూపాలు లోటువస్తుందన్న అందువల్ల పరయిందికాదు పోనీ ఆ లోటువచ్చే మాట నిజమే అయినా ఆస్తులు, అప్పుల పంపిణీలో ఆంధ్రకు 50 కోట్ల రూపాలు రావలసివున్నవి గనుక ఆదిగాక సుద్య నిషేధాన్ని రద్దుచేస్తే అందువల్లకూడా మరికొంత ఆదాయంవస్తుంది అప్పుడు రాష్ట్రం నిశ్చయంగా ఆర్థికంగా సుస్థిరంగా వుండగలదు"

శ్రీ భగవంతరావుగారి కృతజ్ఞతాభివందనలతో సభ సమాప్తమయింది

ఆటల పోటీలు

తెనాలికి 8 మైళ్లు దూరంలోవున్న పంగల జాగర్లమూడిలో పర్వ విద్యాప్రదాయిని సంఘం వారి యాజమాన్యాన జరిగిన సభలో ఆటల పోటీలలోను తిరిగిన పోటీలలోను గెలుపొందిన విద్యార్థులకు శ్రీ కొత్త రఘురామయ్యగారు బహుమతులు పంచిపెట్టారు జాగర్లమూడిలో శ్రీ కొత్తి వెంకయ్యచౌదరి హైస్కూలు విద్యార్థులు ఆ పోటీలలో పాల్గొన్నారు. సుమారు 500 మంది విద్యార్థులకు బహుమతులు లభించినవి అక్కడి గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కె రామకృష్ణయ్యగారి కృతజ్ఞతాభివందనలతో సభ సమాప్తం అయింది

ప్రెస్ క్లబ్బులో టెలిఫోనుకు ప్రారంభోత్సవం

ఈ నెల 7వ తేదీన తెనాలి ప్రెస్ క్లబ్బు కార్యాలయంలో టెలిఫోనుకు శ్రీ కొత్త రఘురామయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు తమ కార్యాలయానికి ప్రత్యేకంగా టెలిఫోన్ సౌకర్యం కలిపించుకోడంలో పత్రికా విలేఖరులు జరిపిన అవిరళ కృషిని ఆ సందర్భంలో శ్రీ రఘురామయ్యగారు ప్రశంసించారు తెనాలివంటి పట్టణాలలోని పత్రికా విలేఖరులకు ప్రత్యేకంగా టెలిఫోన్ సౌకర్యాలున్నప్పుడే ఎప్పటికప్పుడు వివిధ విషయాలను సమగ్రంగా తెలిసికొనడం సులభమవుతుందని కూడా ఆయన అన్నారు

అంతకు ముందాయన గౌరవార్థం ప్రెస్ క్లబ్బులో విందు జరిగింది ప్రెస్‌క్లబ్బు ఉపాధ్యక్షులు శ్రీ వి సుబ్బారావుగారు సభికులకు స్వాగతం చెప్పారు కార్యదర్శి శ్రీ ఎమ్ లక్ష్మణరావుగారి కృతజ్ఞతాభివందనలతో సమావేశం పూర్తయింది స్వ వి

శ్రీ పాటి శ్రీరాములు స్మారక వారి కొన్నక పాఠశాలలో 1 వ ఫారం నుంచి రెండవభాషగా సంస్కృతం బోధించడానికి అవసరమైన ఉపాధ్యాయులను నియమించవలసిందిగా కమీషనరుగారిని కోరుతూ మరొక తీర్మానం చేశారు. 220 మంది పథకజనులకు విద్యాసేవ పథకజన విద్యాశాఖవారికి కౌవలసిన ఖర్చులను మంజూరు చేస్తూ మరొక తీర్మానం చేశారు

విదేశాలతో పాకిస్తాన్ వస్తు వినిమయ ఒప్పందాలు

కరాచీ ఫిబ్రవరి 9 ఇటలీ హాంగ్‌కాంగ్‌లకు 20 వేల బేళ్ల పత్తిని ఎగుమతిచేసి, అందుకు వినిమయంగా వారి వద్దనుంచి కృత్రిమపట్టు, పట్టునూలు దిగుమతి చేసుకోడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అదేశాలతో ఒడంబడికలు కుదుర్చుకుంది.

కవిలేశ్వర పురానికి రెండుమైళ్ళ దూరంలో గోదావరిగట్టుకు పడిన గండ్లను ఈ నెల 2 వ తేదీనాడు మద్రాసు ప్రభుత్వపు రీవర్ ఇంజనీయరు యల్ వెంకటకృష్ణయ్యగారు ఆ ప్రాంతంలోని తమ ఉద్యోగులతోపాటు పరిశీలిస్తున్న దృశ్యం

గోదావరి ట్రబుకు ఎడి గండ్లు పడి ఏటి ఒడ్డు మరొకదృశ్యము

కర్నూలు ఆస్పత్రిలో జిల్లా కీయనివారణ సంఘంవారు కట్టించుతున్న కీయ చికిత్సాలయానికి రాష్ట్ర ఆరోగ్యమంత్రి ఎ వి సెట్టిగారు ఫిబ్రవరి 1 వ తేదీన శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

రంప చోడవరం, పెద్దాపురం తాలూకాలలో నీటి ఎద్దడి

సత్వర చర్యలకు ప్రజల విజ్ఞప్తులు

రాజమండ్రి, ఫిబ్రవరి 9 మద్రాసు ప్రభుత్వ గ్రామోద్ధరణ కార్యకర్తలు శ్రీ బలుసు ప్రభాకర పట్టాభిరామారావుగారు తూర్పు గోదావరి జిల్లా మెట్టప్రాంతాలయిన రంప చోడవరం, పెద్దాపురం తాలూకాలలోని కొన్ని గ్రామాలను నిన్న సందర్శించిన సందర్భంలో ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంవల్ల పంటలు పోయి మనీ క్రాగడానికి ముందిచిన్నట్లుకూడా దొరకడంలేదనీ ప్రజలు మంత్రిగారికి విన్నవించారు

(కరువు పనులు ప్రారంభించడం ద్వారా ఈ తాలూకాలలోని ప్రజలకు ప్రభుత్వం వృత్తులు చూపించకపోతే యీ తాలూకాలలో దారుణ క్షామం యేర్పడగలదనికూడా ప్రజలు మంత్రిగారికి తెలియచెప్పుకున్నారు ఈ తాలూకాలలోని రైతులకు యీ సంవత్సరానికి శిస్తు రద్దుచేయక ఇప్పించాలనీ, ఇట్టి పరిస్థితులలో చిన్న చిన్న ప్రణాళికల పనులు జరిపినట్లయితే ప్రజలకు నీళ్లు లభించడమేగాక వృత్తులు కూడా దొరుకుతవని గనుక ప్రభుత్వం యీ పనికి తక్షణం పూనుకోవాలని ప్రజలు అభ్యర్థించారు

మద్రాసు శాసనసభ్యులు శ్రీ నీరుకొండ వెంకటరామారావు, కారం బాపన్నదొర, కోట రామస్వామి ప్రభృతులుకూడా మంత్రిగారి వెంట యీ పర్యటనలో పాల్గొన్నారు

గోకవరంలో జిల్లాబోర్డు సభ్యులు శ్రీ దాసరి సత్యనారాయణమూర్తిగారు మంత్రిగారి గౌరవార్థం విందు చేశారు గోకవరంగ్రామ పేదసంఘం వారి యాజమాన్యాన శ్రీ నీరుకొండ వెంకట్రామారావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో అక్కడికి సమీపంలో కొత్తపల్లిపద్ద రెండు కొండల మధ్యగా ప్రవహించే పెలయేరుకు అడ్డుకట్ట నిర్మించి ఆ నీటిని వ్యవసాయానికి వినియోగిస్తే సుమారు 84 000 ఎకరాలు మాగాణి వ్యవసాయానికి లభిస్తవని మంత్రి పట్టాభి రామారావుగారికి వివరించారు

మంత్రిగారు సమాధానం చెబుతూ రైతు విద్దలయిన తమకు రైతుల కష్టాలు చక్కగా తెలుసునని, అధికారులతో ప్రత్తికి వినియోగించే యేసూదవల వయినా అతిశ్రద్ధగా పరిశీలించి అవసరమైన జరిపేటందుకు ప్రయత్నిస్తామన్నారు

సభాధ్యక్షులు శ్రీ వెంకట్రామారావుగారు మాట్లాడుతూ రైతులపట్ల మంత్రి పట్టాభిరామారావుగారికి గల శ్రద్ధాసక్తులకు తొలిగడ్డ పంపింగు స్కీము విషయంలో వారు చూపించిన శ్రద్ధాసక్తులే ప్రజల నిదర్శనమనీ, అధికారులందరిలాగా ప్రజలేదైనా చెప్పకుంటే చూస్తాం, చేస్తాం అని చెప్పే స్వభావం మంత్రిగారికి లేదన్నారు

రంపచోడవరంగ్రామం సందర్శించిన తరువాత ఆ రాత్రి మంత్రిగారు పెద్దాపురం వెళ్లారు (స్వ వి)

రాజమండ్రికి మంత్రి పట్టాభి రామారావుగారి రాక

రాజమండ్రి ఫిబ్రవరి 9: రంపచోడవరం తాలూకాలోని ఆదివాసుల ప్రాంతాలను పరిశీలించే నిమిత్తం మంత్రి శ్రీ బి ఎస్ పట్టాభిరామారావుగారు మద్రాసు నుంచి యీనేళ పుదయం ఇక్కడికి వచ్చారు గోదావరి స్టేషనువద్ద వారికి మద్రాసు శాసనసభ్యులు శ్రీ కారంబాపన్నదొర, శ్రీయుతులు కోటరామస్వామి రాజా సత్యనారాయణ కృష్ణంరాజు, పడాల సత్యనారాయణ రెడ్డి, నీరుకొండ వెంకటరామారావు రిమ్మలపూడి వెంకటసుబ్బారావు, జిల్లా కలెక్టరు శ్రీ ఉద్దండరావన్, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పసలపూడి పోతరాజు, జిల్లా కార్యదర్శి శ్రీ కానిపాటి వెంకట్రాయ చౌదరి, పట్టణ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ తిలపర్తి వెంకటపున్నయ్య శ్రేష్ఠిగారలు స్వాగతమిచ్చి పూలమాలలు వేసి కృతులం చేశారు ట్రావెలర్సు బంగాళాలో పట్టణ కాంగ్రెసు సంఘంవారు మంత్రి పట్టాభి రామారావుగారి గౌరవార్థం విందు చేశారు ఈ పర్యటనలో విశేషమేమైనా వున్నదా అని ఆంధ్ర పత్రిక విలేఖరి మంత్రిగారిని ప్రశ్నించగా తాము ఆదివాసుల సంక్షేమానికి సంబంధించిన ఆదివాసుల ప్రాంతాలను ఇంతవరకు చూడలేక పోయితిమనీ అందుకే యిప్పుడు బయలుదేరి వచ్చామనీ అన్నారు ఇక్కడినుంచి వెంటనే మంత్రిగారు కారులో గోకవరం వెళ్ళారు. స్వ వి

పాలేటి ఆనకట్ట మరమ్మతులు

వేసవిలో ప్రారంభమయ్యే సూచన

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9 ఇచటికి 8 మైళ్ళదూరమున కట్టుకొటవరం వద్దగల పాలేటి ఆనకట్టను, 'కాలవలు మరమ్మతుచేయుటకుగాను బల్లూరు వెంకటసుబ్బారావు మూపరై జగ్గయ్యగారు వచ్చి నిన్న టినుంచీ కొలతలు తీసుకొని అంచనాలు తయారు చేస్తున్నారు. మా ప్రతినిధివిచారించగా ఒకవారములోగా లలో అంచనాలుతయారుచేసి పంపెదమని ప్రభుత్వమువారి నుండి మంజూరు అయినాగాని వేసవికాలములోపనిప్రారంభింపబడునని చెప్పారు. లోగడ నైజాం యూనియన్ ప్రభుత్వమువారు కార్మికులు వ్రాసికొని ఉండుటచే ఉభయ ప్రభుత్వములనుండి అనుమతి వచ్చేదాకా ఆలస్యమవేనన్న 1868 ఫసలికి రైతులకు నీరు అందుకొన తూలోపలనే తూపనులు పూర్తిచేయుట అవసరమని కొలతలు, అంచనాలు వగైరా పనులు ప్రారంభించినామని తెలియజేశారు పాలేరు యిరిగేషన్ ప్రసిడెంటు కట్టమూరి రామారావుగారు యిచ్చు చెచ్చట మరమ్మతు అవసరమైనది సూపరైజరుగారికి చెబుతూ వారి వెంట వుండి పని చేయిస్తున్నారు అనకట్ట, కాల్వలమరమ్మతు పనులకు అంచనా సుమారు 80 వేల వరకు వుండునని తెలుస్తున్నది

పతిత సేవకై దీక్షా కంకణం

కాకర్లగ్రామంలో ప్రజా నిర్ణయం

కొత్తపూడెం, ఫిబ్రవరి 6 మొన్న పోమవారంనాడు కాకర్లగ్రామంలో బాంధుక సేవాసమితోత్సవ సందర్భంగా 12 మంది గ్రామస్థులు కులమతి విచక్షత పెటుకోకుండా వికలాంగులూ పతితులుసేవచేయడానికి దీక్షాకంకణం కట్టుకొన్నారు ఆ సమావేశానికి డిప్టీ కలెక్టరు బి కె పెంటయ్య, తాలూకాపన్నయి ఆఫీసరు జగదీశప్రసాద్, సివిల్ సప్లయిల చీఫ్ ఇన్‌స్పెక్టరు జానూరాలుగారూ, ఇంకా కదితరులూ కూడ హాజరైనారు.

జాతీయపతాకా ప్రతిష్ఠాపనతో సభ ప్రారంభమయింది మృణ్మయ పాత్రల ప్రదర్శనం, పశుప్రదర్శనం, శిశుప్రదర్శనంకూడ ఏర్పాటుచేశారు శిశుప్రదర్శనంలో 14 బహుమతులూ గెలిచి, 9 నెలల ఒక పసిబిడ్డ మొదటి బహుమతికదించింది హరిజనవాడలో పరిశుభ్రతనుపాటించి, పాటుపడ్డ చేస్తున్నవారిని హరిజన యువతులు కూడ బహుమానాలిచ్చారు

హోమియో వైద్యంపట్ల ప్రభుత్వ వైఖరి

తూర్పు గోదావరి హోమియో సంఘ నిరసన

రాజమండ్రి, ఫిబ్రవరి 9: తూర్పు గోదావరిజిల్లా హోమియో సంఘము వారి సమావేశము నిన్న మండపేటలో డాక్టర్ నిలకా దీక్షితులుగారి అధ్యక్షతను జరిగినది హోమియో వైద్యపద్ధతి విషయమున మద్రాసు ప్రభుత్వము వారు, భారత ఆరోగ్యశాఖవారు అవలంబించుచున్న వైఖరిని విమర్శిస్తూ కార్యదర్శి డాక్టర్ యం రామకృష్ణారావుగారు మాట్లాడారు. బెంగాలు-మధ్యప్రదేశ్ తెలుగువాళ్ళూ కొచ్చిన ప్రభుత్వములవారు హోమియో వైద్యమును గుర్తించి అనిధాళిని వృద్ధికి తోడ్పడుతూవుంటే-మద్రాసు ప్రభుత్వము స్థానిక సంస్థలవారు హోమియో వైద్యశాలలను ఏర్పాటు చేయకుండా అడ్డు తగులుచుండుటను గర్హిస్తూ తీర్మానించారు.

సంఘ సభ్యులు డాక్టర్ దుర్గాశర్మ (పెదాపురం) డాక్టర్ హనుమంతరావు (కోరుకొండ)గార్లు ఆశాలమరణమునకు సంతాపమును తెలుపుతూ తీర్మానించారు (స్వ వి)

జగ్గయ్యపేట వేరుశనగ మార్కెట్

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 8: తూర్పు మదరాసురాష్ట్రి మార్కెటింగు ఆఫీసరు కృష్ణాజిల్లా, పొగాకు, వేరుశనగ మార్కెటు శిక్షకులుగారలు వచ్చి గ్రామములోని వేరుశనగ వ్యాపారస్థులను మార్కెటు ఆవరణలో సమావేశపరచి ప్రభుత్వ పుత్తిరువులు ధిక్కరించుట మంచిదికాదని, మీరు మార్కెటు యార్డులో కొటాచేసుకొనవలసి వచ్చని, అట్లు చేయనియెడల మార్కెటులో నిర్బంధముగా క్రయవిక్రయాలు అమలులో పెట్టుటకుగాను ప్రభుత్వము వారికి అధికారులను వచ్చునని హెచ్చరించారు వర్తకులు స్థలము చాలదనగా, చాలనిచో ఆ విషయము మేము ఆలోచించుతాము అని చెప్పారు.

మంగళగిరి పొగాకు మార్కెటింగ్ యార్డు

మంగళగిరి, ఫిబ్రవరి 9: ఇక్కడి పొగాకు మార్కెటింగ్ యార్డు జనవరి 29 వ తేదీనుంచి పని ప్రారంభించింది ఇప్పటికి సుమారు 50 పొగాకు కెండెములు వేలం చేయబడినవి పొగాకు కంపెనీల యజమానులు వేలంలో పాల్గొన్నారు వేలంధర కెండెమునకు 600 రూపాయల నుంచి 730 రూపాయల వరకు పెరిగింది

ఈ యేడు ప్రాంతంలో సుమారు పదివేల ఎకరాలలో పొగాకు చేయబడింది పంట పరిగ్గా పండలేదనీ ఈ యేడు చాలనష్టం వచ్చినట్లు రైతులు అనుకొంటున్నారు తాడికొండ, మంగళగిరి గ్రామములలో మార్కెటింగు యార్డులు ప్రారంభింపబడడంవల్ల పండూరు, తాడికొండ, మంగళగిరి గ్రామములలోని కంపెనీలలో చాలమంది కార్మికులు నిరుద్యోగులయినట్లు తెలుస్తున్నది (స్వ వి)

3 వ వారం దిగ్విజయంగా ప్రదర్శింపబడుతోంది..

ఓరోకోటా నాచెల్లెలు

పరవ్వతి	విజయవాడ	జనతా	అనంతపూరు
పరవ్వతి	గుంటూరు	నేమలా	పండ్యాల
పరవ్వతి	మచిలీపట్నం	2 వ వారం	
మినర్వా	విజయనగరం	12 ఫిబ్రవరి 53 నుండి	
మినర్వా	విశాఖపట్నం		
మినర్వా	రాజమండ్రి	సాగర్	హైదరాబాద్
పూర్ణా	కాకినాడ	పారమౌంట్	సికింద్రాబాద్
కేపరి	ఏలూరు	లక్ష్మి	వరంగల్లు
సత్యనారాయణ	తెనాలి	కంకర్	ఖమ్మంమెట్టు
స్వామిజీ	భీమవరం	12 2 53 నుండి ప్రారంభం	
వెంకటేశ్వర	నెల్లూరు		
సరస్వతి	కడప	ఛాండ్	కర్నూలు
రాయల్	బళ్లారి	రామకృష్ణ	అనకాపల్లి

సెంధియా
మద్రాసు - రంగూను - రెగ్యులర్ సర్వీసు
"S S జలదుర్గ"
12 మార్చి 1953
తేదీన పై స్టీమరు మద్రాసునుండి రంగూనుకు ప్రయాణికుల కోసం సరకులకోసం ప్రయాణము కావచ్చును ఇందులో మొదటి తరగతి రెండవ తరగతులకున్నూ తెక్కు ప్రయాణమునకున్నూ సామగ్రి తెక్కించుటకున్నూ వలసినంత స్థలములుగలవు ఈ నౌకలో ప్రయాణము చేయదలచి అవసరమైన పాస్‌పోర్టు పొందియున్నవారు దిగువ అడ్రసు వారిని బుకింగు వగైరా వివరములకు కలుసుకొన కోరదగినవారు
ఏజంట్లు,
కె పి వి షేక్ మహమ్మద్ కాదర్ అండ్ కంపెనీ,
41 లింగి చెట్టి వీధి మద్రాసు-1 ఫోన్ : 4973/8
తెక్కు-స్టీమరు ప్రోకర్లు ఓ యస్ వకాకరంబి మారికార్ & కంపెనీ
26 ఎఱ్ఱబాలచెట్టివీధి కి టి మద్రాసు ఫోను నెం 4728



ఈ గుడ్డలు అన్నీ
501 బార్ సబ్బుయొక్క యీ చిన్నముక్కతోనే తుడుకబడినవి 501 లో పొకరశాతమన్న ఎక్కువ సబ్బు వుండుటచే దాంతో దాలా గుడ్డలను శుభ్రపరచును; అది ఎక్కువ కాలం మన్నును; గుడ్డలు ఏమాత్రం చెడిపోవు
501 SPECIAL SOAP
అన్ని బజారుగుడ్డలకు హెచ్చుమగు 501 స్పెషల్ సబ్బు దొరుకుచుంది అది వాటిని శుభ్రంగా ప్రకాశవంతంగా క్రొత్తవాటివలె వుండునట్లు చేయును
వాషింగు సబ్బులతో
యింటివద్ద గుడ్డలు పుడుకుట చాల కీలిక మరియు చాల పనక కూడా
ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

చదివి చూడండి !!
అన్ని ముఖ్య పత్రికలలోను
ప్రదర్శింపబడుచున్నది.
డాక్టర్ పాలకక్షన్నవారి
"బ్రతుకు తెరువు"
రచయిత రామకృష్ణ

వేలం ప్రకటన

1958 54 సంవత్సరమునకు గుడివాడ మునిసిపల్ డెయిలీ మార్కెట్టు, మాంసము, చేపల మార్కెట్టు, బీఫ్ మార్కెట్టు, కసాయిశాలలు, బస్సు స్టాండు మరియు బండ్లు దొడ్డి వగైరాలలో రుసుము వసూలు చేసుకొనే హక్కులు గుడివాడ మునిసిపల్ కమీషనరు గారిచే గాని లేక వారిచే నియమింపబడిన వారిచే గాని పురపాలక కార్యాలయములో 13-2-1958 తేది ఉదయము 9 గంటలకు బహిరంగముగా వేలము చేయబడును

(సం) పి కోటిలింగం,
కమీషనరు,
గుడివాడ మునిసిపాలిటీ, కృష్ణా జిల్లా

ప్రకటన

కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసులో నున్న లోకలు ఫండు రెవెన్యూ బద్ద 1953 1954 సంవత్సరములో సుంకములు వసూలు చేసుకొనే హక్కును, కృష్ణా జిల్లా బోర్డు ప్రెసిడెంటు గారివల గాని వారి అనుమతి పొందిన వారివల్లగాని 1958 ఫిబ్రవరి 23, 24, 25, 26 27 తేదీలలో వేలం చేయబడును పాటలో పాల్గొనవలచినవారు తాలూకా తహసీల్దారు వద్దనుండి సాల్వెన్సీ సర్టిఫికేటును పొంది వేలము కాలమందు వేలము చేయు ఆఫీసరువద్ద హామీలు చేసుకొనవలెను అట్లు హామీలు చేయుని వారు పాటకు అర్హులు కారు పాట వివరములు వగైరా కూడా పూర్తి వివరములు కోరువారు కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసులో గాని కృష్ణా జిల్లా హైస్కూల్ డివిజనల్ యంజనీయరు, హైస్కూల్ అసిస్టెంటు యంజనీయర్ల ఆఫీసులలో గాని లేదా హైస్కూల్ మరియు వైజర్ల ఆఫీసులలో గాని తెలుసుకొనవచ్చును

(సం) కాశాని వెంకటరత్నం,
81-1 58. ప్రెసిడెంటు,
కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసు, చిలకలపూడి

సర్వారావుపేట సబ్ కోర్టులో

A. No 85/52.

అప్పీలెంటు: కొత్త చలపతిరావు
రెస్పాండెంటు: తుమ్మల వెంకట రత్నం రెస్పాండెంటుకు

ఈ నందు అప్పీలు విచారణ నోటీసు నిచ్చుతము 17 2 58 తేదీన కాయిదా కలదనీ వారు ఆస్తిపత్రులు కోర్టువారికి కాయిదాలోగా తెలియజేసుకోవలెను.

(సం) ముత్తనపల్లి వెంకటేశ్వర్లు,
అప్పీలెంటు వకీలు.

ఆంధ్రా యూనివర్శిటీ నోటీసు

(1) 1954 ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షలకు సంబంధించిన తెలుగు, ఉర్దూ పాఠ్యపుస్తకములు మద్రాసు రాష్ట్రము హైదరాబాద్, మైసూరు, కొచ్చిన్ & తిరువాన్కూరు రాష్ట్రముల లో విక్రయించుటకున్నూ, (2) ఈ యూనివర్శిటీయొక్క ఇంటర్ మీడియేట్ ఇంగ్లీషు, తెలుగు పుస్తకము విక్రయించుటకు, సోల్ రైట్స్ 1958 మార్చి 31 తేదీ వరకు మధ్యాన్నము 4 గంటలకు మీరు చేసిన కవర్లలో పెండిల్లు ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారుగారికి ఒక పెట్టెలో అంగీకరింపబడును వివరములకు రిజిస్ట్రారుగారికి వ్రాసి తెలిసికొనవచ్చును.

రిజిస్ట్రారు,
వాల్తేరు 7 2 58. } ఆంధ్రా యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫీసు

నోటీసు

17—1—58 తేదీ ఆంగ్రపత్రిక దిన పత్రికలో ప్రచురింపబడిన 1958 54 సంవత్సరమునకు మార్కెట్లు వగైరా వేలం నోటీసు తదుపరి, పెద్దాపురము మునిసిపల్ కార్యాలయాన 6—2—58 తేదీ నాం 88 నెం రిజిస్ట్రేషనులో మునిసిపల్ మార్కెట్టు కాంపౌండులలో 1—4 1958 తేదీనుండి వసూలు చేయవలసిన పిట్టలు కాయిగితపు మార్పు చేసియున్నారు. అందువలన మార్కెట్లు, కాంపౌండులు వగైరాలలో ఫీజులు వసూలు చేసుకొనే హక్కులను 16—2—58 తేదీనాడు బహిరంగా 24—2—58 తేదీ మధ్యాహ్నము రెండు గంటలకు పెద్దాపురము మ్యునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము చేయబడును వేలం నోటిఫికేషనులోని షరతులు పట్టీ, రేట్ల పట్టీ వగైరా పత్రములు ఈ దిగువవారి ఆఫీసునందు అర్జీ దాఖలు చేసి పొందవచ్చును

(సం) టి హెచ్ రంగారావు
కమీషనరు
పెద్దాపురము మ్యునిసిపాలిటీ

ఘనసారచందిని

ఎరుపు, తెలుపు, పసిమి, దురదుగల స్త్రీ పురుషుల వ్యాధులను అందించు మహా సీసా రు 2/4 అనుపానమునకు ఇండి అత్తరు సీసా రు 1/ పోస్టేజి 12 అణాలు పి కె ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద మహాఔషధము పెరిదేవి (నెల్లూరు జిల్లా)

'మున్సిపల్ పనివారల జీతాలు పెంచాలి'

స్థానిక సంస్థల పరిపాలనా మంత్రికి విజ్ఞప్తి

విజయవాడ ఫిబ్రవరి 8: ఆంధ్రరాష్ట్ర మునిసిపాలిటీల స్థానిక సంస్థల పనివారల యూనియన్ రాయబారుల సంఘం తిరుపున, శ్రీయుతులు ఎల్ వి రత్నం, (విజయవాడ) పి బ్రహ్మానందం (పర్వారావుపేట) ఆర్ నాగయ్య (గుంటూరు) గారలు, నిన్న యిక్కడి స్థానిక సంస్థల పరిపాలనా మంత్రి శ్రీ ఎన్ శంకరరెడ్డిగారిని కలుసుకొని, జీతాలు హెచ్చించాలని, ఇళ్ల అద్దెల అలవెన్సులు యిప్పించాలనికోరుతూ, ఒక విజ్ఞాపన సమర్పించారు

కేంద్రప్రభుత్వ నిర్ణాయక సంఘం సిఫార్సులను, మున్సిపల్ పనివారలకు వర్తింప చేయాలని కోరారు ప్రభుత్వం చే నియమింపబడిన కనీస వేతన నిర్ణాయక సంఘంవారు, మున్సిపల్ పనివారలకు, అన్ని కలిపి కనీసం నెలకు 40 రూ. లకు తక్కువగాకుండా యివ్వాలని సిఫార్సు చేసినట్లు విషయం తెలుపుచూ ఆ విధంగా మున్సిపల్ పనివారల జీతాలు నిర్ణయించవలెనని కోరారు

విజయవాడ పురపాలక సంఘంవారు లోపడ మున్సిపల్ సిబ్బంది చేసిన జీతాలను పెంచాలని తీర్మానించడం జరిగిందనీ ప్రభుత్వం, ఆ తీర్మానాన్ని ఆమోదించ లేదని, యీ పరిస్థితిలో ప్రభుత్వం నిర్ణయించిన 25 రూ. కనీస వేతన చట్టాన్ని తొలగించి వేతన నిర్ణయాధికారం పురపాలక సంఘాలకే వదలి వేయాలని సూచించారు

మున్సిపల్ మినియల్ (తక్కువ తరగతి) సిబ్బందికి అద్దె అలవెన్సు యివ్వడానికి ఆమోదించాలని, నౌకరీ చాలించుకొన్నప్పుడు ఉపకార వేతనం క్రింద కొంత రొక్కం యిచ్చే యేర్పాటు చేయాలని అర్థించారు మున్సిపల్ సిబ్బందికి ఇళ్ల అద్దె అలవెన్సు యివ్వడం విషయమై, విజయవాడ పురపాలక సంఘంవారు చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదించక పోవడం భావ్యంగా లేదని, పురపాలక సంఘం మళ్లీ తీర్మానం చేశారని, దీనిని ప్రభుత్వం త్రోసిపుచ్చడం అన్యాయం చేయడమే అవుతుందని, విజయవాడ మున్సిపల్ కార్మిక యూనియన్ కార్యదర్శి ఎల్ వి రత్నంగారు విన్నవించారు

మంత్రిగారి సలహా

విజయవాడ మునిసిపల్ మినియల్ పనివారలు నిన్న "కార్మికుల కనీసవేతనాల్ని ప్రభుత్వం తీర్చాలి" అనే నినాదాలతో ఊరేగుతూ ట్రాఫికుల్ని బంగాళాలవద్ద శ్రీ ఎన్ శంకరరెడ్డి గారిని కలుసుకున్నారు శ్రీయుతులు తిమ్మిన పోతరాజు, ఎల్ వి రత్నం గార్లు వారిపాధకభాధకాలను గురించి మంత్రిగారికి వివరిస్తూ అద్దె అలవెన్సు పుంజూరుచేయాలని కూచించారు.

శ్రీ శంకరరెడ్డిగారు శ్రద్ధగా వినే జేబులో మొత్తంమీద దారిద్ర్యం ఏర్పడిందనీ, దేశాభివృద్ధికి అందరూ కృషి చెయ్యాలనీ, మునిసిపాలిటీలో డ్రయినేజీ, నీటివసతులవంటి సౌకర్యాలు జరుగవలనీ ఉన్నదనీ ఎంతవరకు భరించగలదో పరిశీలించి మీ కోరికల విషయం ఆలోచిస్తామనీ తెలియజేశారు.

'డైనేజీ స్కీమును మంజూరు చేయాలి'

విజయవాడ పట్టణ కమ్యూనిస్టుపార్టీ కమిటీ తరఫున శ్రీయుతులు టి వెంకటేశ్వరరావు, పి రామారావు గార్లు మంత్రి శ్రీ శంకరరెడ్డిగారికి ఒక మెమొరాండం సమర్పిస్తూ విజయవాడ డ్రయినేజి స్కీమును మంజూరుచేయాలనీ, మునిసిపల్ కార్మికులకు ఇంటి అద్దె అలవెన్సు ఇచ్చేలాగ చూడాలనీ, కృష్ణలంకలో రోడ్లు వేయటానికి అనుమతించాలనీ, "రత్నప్రభాపతి మునిసిపల్ కమిటీ" తయారుచేసిన మునిసిపల్ నివేదికను వెంటనే ప్రచురించాలనీ కోరారు

మైనరు పంచాయతీల ఎన్నికలు

విజయవాడ ఫిబ్రవరి 8: ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ శాసకులు శ్రీ చండ్ర రాజేశ్వరరావు, ఎస్ కామమంతరావు ఎస్ నారాయణస్వామి, కొల్లా వెంకయ్య, పిల్లంశెట్టి విశ్వేశ్వరరావుగార్లు నిన్న ఇక్కడి స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ శంకరరెడ్డిగారిని కలుసుకుని మైనర్ పంచాయితీ ఎన్నికలలో అక్రమాలు జరుగుతున్నవనీ అందువల్ల వాటిని ఆపుచేయటమో, లేదా రద్దుచ్యవాలటు పద్ధతిని అమలు పరచటమో జరపాలనీ కోరారనీ, అందుకు మంత్రిగారు ఏమీ జరపటానికి వీలులేదని జవాబు ఇచ్చారనీ తెలుస్తున్నది.

రేపల్లె ఒంగోలు డిప్యూటీ పంచాయితీ ఆఫీసర్లు అన్యాయం చేస్తున్నారని ఆరోపించినట్లున్నా, ఆ విషయంలో విచారించి తగిన దర్యాప్తు తీసుకుంటామని మంత్రిగారు హామీ ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది. (స్వ వి)

మంగళగిరిలో మతూచి: ముగ్గురి మరణం

మంగళగిరి, ఫిబ్రవరి 9:

ఈ పట్టణములో పోటీకము 14 మందికిపోలీ యిప్పటికి ముగ్గురుమరణించినట్లు అధికారిత్వా తెలిసినది హెల్త్ డిపార్టుమెంటువారు టీకాలు వేస్తూ వ్యాధి హెచ్చు కాకుండా ప్రయత్నిస్తున్నారు.

కవివారంనాడు సెంట్రల్ స్టేషనులో దిగినప్పుడు సైనిక దళాల గౌరవాభివందన విన్యాసాన్ని తిలకిస్తున్న దక్షిణప్రాంతసర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ యస్ యం శ్రీనగేష్ అందరిలోకి మిన్నగా కనిపించే పొడవైన గడ్డం కలవాడు భారత వైమానికదళ కమాండర్ సెంట్రంలో జరిగిన పెరేడులో దక్షిణప్రాంతసర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ శ్రీ నగేష్‌నుంచి ట్రాఫీ బహుమతినిపుచ్చుకొంటున్న మాంగ్ ఫ్లా మైంట్

తూర్పు అట్లాంటిక్, మధ్యధరాప్రాంతంలోని అమెరికా నౌకాదళ సర్వసేనాని వైస్ అడ్మిరల్ కెర్లర్‌రెడ్ తన పతాక నౌకతో ఈమధ్య మద్రాస్ వచ్చి 5 రోజులున్నారు ఆ నౌకలోని నావికులు ఆదివారంనాడు 100 మంది చిన్న పిల్లల్ని ఆహ్వానించి దాకలెట్లు బిస్కట్లు పిప్పరమెంట్లు పంచిపెట్టారు చిత్రంలో కనిపించేవారు అడయార్‌లోని సేవా సమాజానికి చెందిన వారు.

రాజమండ్రి ఆర్ట్సు కళాశాల

విద్యార్థిసంఘాల వార్షికోత్సవం

రాజమండ్రి, ఫిబ్రవరి 8:

స్థానికప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘముల వార్షికోత్సవములు నిన్నటి రోజున వీరేశలింగం హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారి అధ్యక్షతన జరుపబడినవి విద్యార్థుల ఆటలు. వ్యాసరచన - వేషధారణ పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచబడినవి కళాశాల ప్రిన్సిపాలు శ్రీ కె వి పున్నయ్య పంతులుగారు కళాశాల విద్యార్థుల సంఖ్యలో అభివృద్ధి-కాలోచిత సంవత్సరములో నూతన భవనములలో కళాశాల ప్రారంభింపబడిన తర్వాత విద్యార్థుల ప్రవేశమువలనుంచే సౌకర్యములూ-వివరించారు. కళాశాల విద్యార్థి యూనియన్ కార్యదర్శి శ్రీ ఆర్ భీమశంకరం వివిధ శాఖలలో గల సంఘముల కార్యదర్శులూ వారివారి సంఘములు గడచిన సంవత్సరకాలములో జరిపిన కార్యక్రమమును వివరిస్తూ నివేదికలు చదివి వినిపించారు. అధ్యక్షులు శ్రీ కామేశ్వరరావుగారు తమ ఉపన్యాసములో, విద్యార్థులు స్వధర్మమును గుర్తెరిగి క్రమశిక్షణతో వ్యవహరించి - తమ అభ్యుదయమువలన కళాశాల అభ్యుదయమువలన సమాజంచాలని హెచ్చరించారు ఆంధ్ర సారస్వతము యొక్క ప్రాముఖ్యతను వివరించి మాతృభాష అయిన ఆంధ్రములో సారస్వతాభివృద్ధి కలిగి తమభాషా పరిజ్ఞానమును వృద్ధి చేసుకోవాలని సలహా యిచ్చారు "ఆదరణ ధర్మనీతి" ఉపాధ్యాయులు యీ రోజులలో విద్యార్థులకు బోధించవలసిన కర్తవ్యములేదనీ కాలపరిణామమే యువతీయువకులకు ఆదరణ యోగ్యమైన ధర్మనీతి బోధ చేయగలదనీ చెప్పారు కళాశాల విద్యార్థులచే ప్రదర్శింపబడిన నాటికా ప్రదర్శనములతో సభ రాత్రి 10-30 గంటలకు ముగిసినది (స్వ వి)

కాలేజీ విద్యార్థులకు కలెక్టరుగారి ఉద్బోధ

భీమవరం, ఫిబ్రవరి 10:

కేవలం పాఠ్యవిషయాలు నేర్చుకొనడంలో నే గాక ఆటలవిషయంలో తగినంతశ్రద్ధ వహించడం ద్వారా విశాలదృక్పథం అలవరచుకోవలసిందిగా కొమ్మ జరిగిన స్థానిక కళాశాల ఆటల సంఘం వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ కె పి ఎల్ గ్విన్ గారు విద్యార్థుల నుద్బోధించారు

ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇ లక్ష్మీనాథరావు, జిల్లా కలెక్టర్ శ్రీ కె నారాయణ మూర్తిగారలు శ్రీ కలెక్టరుగారిని ఆటల పోటీలు జరుగుతున్న ఆటస్థలానికి తీసుకువెళ్లి చూపించారు. ఆ తరువాత కలెక్టరుగారు బహుమతులు పంచిపెట్టి పై విధంగా ఉపన్యసించారు పెన్నిస్ ఆటలలో గెలుపొందిన శ్రీయుతులు ఎస్, వి శ్రీధరరావు, కె ఉమామహేశ్వరరావుగారలను రన్నర్సుగా వచ్చిన శ్రీయుతులు ఇ వి కృష్ణమూర్తి, ఎ. వి శివరావుగారలను కలెక్టరుగారు ప్రశంసించారు విద్యార్థులకు చక్కటి శిక్షణ ఇచ్చినందుకు గాను వ్యాయామ శిక్షకులకు ఒక 'షేక్' కోటు బహూకరించబడింది మరికొంతమంది విద్యార్థులకు కూడా అటువంటివోట్లు బహూకరించబడినవి (స్వ వి.)

మంగళగిరి హైస్కూలు పునః ప్రారంభం

మంగళగిరి, ఫిబ్రవరి 9 విద్యార్థుల పమ్మెయలంగా క్రితం మంగళగిరివారం అగాయకూ మూసివేసిన హైస్కూలును యివాళ తెరిచారు. హైస్కూలులోని విద్యార్థులలో 650 మందికి 250 మంది హాజరైనారు ఉపాధ్యాయులలో ఉపాధ్యాయులకు పుర్రలుకాకపడం విద్యార్థులొందరు ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేయడం, హైస్కూలు కమిటీ వారు ముగ్గురు ఉపాధ్యాయులను తొలగించడం, యీ మొదలునవన్నీ విద్యార్థులపమ్మెకు హైస్కూలు మూసివేయడానికి కారణాలైనట్లు తెలుస్తున్నది తీసివేసినముగ్గురు ఉపాధ్యాయులస్థానే క్రొత్తవారినిముగ్గుర్ని నియమించారు

ఈ ఉదయం స్కూలు తెరవగానే విద్యార్థులు కొందరు హెడ్మాస్టరును తొలగించవలెనని, కమిటీవారు వ్యాయవిచారణ జరుపవలెనని నినాదాలు చేస్తూ, స్కూలుకు వెళ్ళవలదని మిగతా విద్యార్థులకు హెచ్చరిస్తూ పికెటింగ్ చేశారు. విద్యార్థులలో స్కూలుకు వెళ్ళవలసినవారు వద్దనేవారు వివాదపడుతుండగా పోలీసు వారు వచ్చారు. విద్యార్థులలో కొందరు స్కూలుకు వెళ్లారు మిగతా విద్యార్థులు పమ్మెచేస్తున్నారు

ఆటల సంఘం వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ కె పి ఎల్ గ్విన్ గారు విద్యార్థుల నుద్బోధించారు

ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఇ లక్ష్మీనాథరావు, జిల్లా కలెక్టర్ శ్రీ కె నారాయణ మూర్తిగారలు శ్రీ కలెక్టరుగారిని ఆటల పోటీలు జరుగుతున్న ఆటస్థలానికి తీసుకువెళ్లి చూపించారు. ఆ తరువాత కలెక్టరుగారు బహుమతులు పంచిపెట్టి పై విధంగా ఉపన్యసించారు పెన్నిస్ ఆటలలో గెలుపొందిన శ్రీయుతులు ఎస్, వి శ్రీధరరావు, కె ఉమామహేశ్వరరావుగారలను రన్నర్సుగా వచ్చిన శ్రీయుతులు ఇ వి కృష్ణమూర్తి, ఎ. వి శివరావుగారలను కలెక్టరుగారు ప్రశంసించారు విద్యార్థులకు చక్కటి శిక్షణ ఇచ్చినందుకు గాను వ్యాయామ శిక్షకులకు ఒక 'షేక్' కోటు బహూకరించబడింది మరికొంతమంది విద్యార్థులకు కూడా అటువంటివోట్లు బహూకరించబడినవి (స్వ వి.)

రాజమండ్రి గృహ నిర్మాణ సంఘం

ప్రభుత్వసహాయానికి విజ్ఞప్తి సాధ్యముగాదని మంత్రిగారి జవాబు

రాజమండ్రి, ఫిబ్రవరి 9 కోస్తా పర్యటన పూర్తిచేసుకుని నిన్న హైదరాబాదు తిరిగి మద్రాసు వెళ్లుతున్న మద్రాసు ప్రభుత్వ సహకార శాఖామాత్యులు గౌరవనీయులైన శ్రీ డి సంజీవయ్యగారని రాజమండ్రి సహకార గృహనిర్మాణ సంఘం వారాభ్యర్థించి ఉపాహార విందుచేశారు సంఘాధ్యక్షులు శ్రీయుత్రా పార్థసారథిస్వామి (పల్లికు ప్రాసిక్యూటర్) సంఘము తరఫున విజ్ఞప్తిని సమర్పిస్తూ తమ సంఘములో రు 2 64, 140 అ పేరు ధనము చెల్లించి 204 గురు సభ్యులుగా వున్నారనీ సంఘము 1948 లో రిజస్టరయిందనీ ప్రభుత్వము తగిన ధన సహాయము చేయకపోవుటచే త్వరితగతిని పురోగమింపలేక పోయిందనీ కనుక వెంటనే యీసంఘమునకు యుక్తమైన ఆర్థిక సహాయము చేయించవలసిందనీ విన్నవించారు యీ ఆర్థిక సంవత్సరములో సొమ్ము మంజూరు చేయుటకు వీలులేకపోయినచో సంఘము యొక్క జనరలు ఫండ్సునుంచి అయినా రు 50000/- భవనము కట్టుటకుగాను ఖర్చుపెట్టుకొనుటకు అనుమతి యివ్వవలసిందనీ కోరారు.

మంత్రిగారు సమాధానమిస్తూ యీ ఆర్థిక సంవత్సరములో యీ సంఘమునకు అప్పయినప్పుటకు సాధ్యము గాదనీ జనరలు ఫండ్సునుంచి గృహనిర్మాణమునకు వాడుకొనుటకు అనుమతి యివ్వే విషయములో తాము ఆలోచించి ఉత్తర్వులు పంపగలమని అన్నారు.

శ్రీకళాపంకటరావు (కోకనీకు కేంద్రసహకారబ్యాంకు అధ్యక్షులు) డిప్యూటీ రిజిస్ట్రార్లు శ్రీయుతులు కె. వెంకయ్యశాయుడు వి. గోపాలరావు గార్లు మంత్రిగారితో కూడ వచ్చారు శ్రీమంత్రిగారికి రాజమండ్రిలోని కోటిలింగాల హరిజనులు అర్హులే దేవాలయ భూములను తగిన విశేష స్థలములుగా యిప్పించమని ప్రార్థిస్తూ విజ్ఞప్తి సమర్పించారు.

రొంపేరు బంజరు భూముల పంపిణీ

ప్రభుత్వ వైఖరిగురించి శ్రీ వ్రగడ కోటయ్యగారి విమర్శ

విడుదలలు, ఫిబ్రవరి 7 రొంపేరు బంజరు భూములనుగురించి రొంపేరు ఇరిగేషన్ డెవలప్‌మెంటు కమిటీ తరఫున శ్రీ వ్రగడ కోటయ్యగారు ఇటీవల మద్రాసు ముఖ్యమంత్రికి సమర్పించిన విజ్ఞప్తికి ప్రభుత్వమిచ్చిన సమాధానం అంత సంతృప్తికరంగాలేదని శ్రీ వ్రగడ కోటయ్యగారొక ప్రకటన చేస్తున్నారు

రొంపేరు కమిటీ అధ్యక్షులుగా ప్రభుత్వంనియమించిన ఒంగోలు సబ్ కలెక్టరుగారిని ఇటీవల సందర్శించగా పదరు బంజరుభూములను పంపిణీచేసే విషయంలో అనుసరించదగు విధానాలను సూచించవలసిందిగా మాత్రమే ప్రభుత్వం వారిని కోరిందనీ ప్రతి ఆక్రమణదారు విషయాన్ని విడివిడిగా పరిశీలించి అర్హులయినవారికి పట్టాలు ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి సూచించడం తమ కమిటీ చేయవలసినపని కాదనీ ఒంగోలు సబ్ కలెక్టరుగారు చెప్పినట్లు ఆ ప్రకటనలో పున్నది అసలు యీ బంజరులను ఆక్రమించుకొన్నవారి పక్షమున నున్న విధానాలన్నింటినీ పరిశీలించి ఎరిక్కరించడానికి ప్రభుత్వం పూనుకోవాలని శ్రీ కోటయ్యగారు విజ్ఞప్తిచేస్తున్నారు ఈ కార్యక్రమం అమలుజరుపడానికి వీలుగా ప్రభుత్వంవారు ఒంగోలు సబ్ కలెక్టరుగారికి అదనపు సిబ్బందిని యిచ్చి యోగ్యతగలవారికి పట్టాలిప్పించడానికి ప్రభుత్వం పత్వరంగాపూనుకోవాలనీ, ఈ విషయంగురించి రాష్ట్ర ప్రభుత్వంవద్దకు త్వరలో రాయబారం వెళ్ళనున్నామనీ శ్రీ కోటయ్యగారు ప్రకటనలో తెలియచేస్తున్నారు

ధరలు సక్రమంగా నిర్ణయించాలి

రొంపేరు భూములనుగురించి శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తి

చీరాల, ఫిబ్రవరి 9 రొంపేరు భూములకు మార్కెటురేటు ఆక్రమణదారులవద్ద వసూలు చేయాలన్న ప్రభుత్వపుటుత్తరువులు సమంజసంగాలేవని రొంపేరు ఇరిగేషన్ డెవలప్‌మెంటు కమిటీ కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్యగారొక ప్రకటన చేస్తున్నారు ఈ భూములను చేదవారు ఎన్నోసంవత్సరాలనుంచి అనేక కష్టనష్టాలకోర్చి సాగు చేస్తున్నారనీ, నిరక్షరాస్యులయిన యీ పేదల వ్యవసాయపు రెక్కలు తయారుచేయడం అనే దెన్నడూ జరుగలేదనీ, పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి యోగ్యులయిన వారికి పుచితంగా పట్టాలివ్వడమో లేదా ధర వసూలుచేయక తప్పని పక్షంలో యుద్ధానికి పూర్వపుధరలకే వసూలు చెయ్యాలనీ, ఆవిధంగా చెయ్యని పక్షంలో యీ రైతులయొక్క తీవ్ర ఆందోళనకు ప్రభుత్వం గారి సరి కొలలనీ వస్తుందని శ్రీ కోటయ్యగారు అప్రకటనలో విజ్ఞప్తిచేస్తున్నారు

ఏలూరుతాలూకా కాంగ్రెస్ సంఘ సమావేశం

ఏలూరు, ఫిబ్రవరి 7 ఏలూరుతాలూకా కాంగ్రెసుసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చలపాటి నారాయణరావుగారిలా ప్రకటిస్తున్నారు:

"శ్రీ పట్టపట్ల సింహాద్రిఅప్పారావుగారి అధ్యక్షతన ఈనెల 6 వ తేదీ మధ్యాహ్నం పి॥ గోదావరిజిల్లా కాంగ్రెసుసంఘ కార్యాలయంలో ఏలూరు తాలూకా కాంగ్రెసుసంఘ సమావేశం జరిగింది జనవరినెల ఆయవ్యయాలను పభ్యులు ఆమోదించినతరువాత తాలూకాలో జిల్లాకాంగ్రెసు నియోజకవర్గాలను ఏర్పాటుచేసి పంపించవలసిందిగా ఎకగ్రీవంగా తీర్మానించడం జరిగింది."

మిక్కిలిపాడు, ఫిబ్రవరి 8 చెంగాళ్రాడు దగ్గరవున్న పెర్నారం కాంజాకు చెందిన 25 గుడిసెలు మొన్న 6 తేదీ రాత్రి అకస్మాత్తుగా విప్పంటంకొని నిశ్శేషంగా కాలిపోయాయి గుడిసెల్లోజనం ఎవరి పనుల మీద వారు వెళ్లియుండగా పడి మధ్యాహ్నం ఈప్రమాదం జరిగింది సుమారు 80 పుట్ల జొన్నలు తగలబడిపోయినట్లు చెప్పబడుతున్నాయి. స్వ వి

నాణ్యము తెలిసినవారు వాడు సబ్బు

పరిశోధించి ఎన్నబడిన టానిక్ వెజిటబుల్ నూనెలతోను మరియు తదితర పదార్థములతోను ప్రత్యేకముగా అత్యుత్తమమగు మార్పులేని శ్రేష్ఠతను కలిగి యుండునట్లు తయారైనది మిక్కిలి పెద్దదైన ఈ టాయ్‌లెట్ సబ్బు నురుగును వాడిన పిమ్మట ఆహ్లాదకరముగాయుండి ఎంతోసేపు సుగంధ పరిమళము విలిచి యుండును

జ్ఞాపకముంచుకొనుడు

మనోహరమైన ఈ సబ్బు పరిశుభ్రము లాభదాయకము అని శాస్త్రీయముగా రుజువు చేయబడినది

★ చూచుటకు గాజువలె నిష్కళంకముగా యుండు వస్తువులు పరిశుభ్రతనుగాని శ్రేష్ఠతనుగాని ఎంత మాత్రము సూచించనప్పటికీ కొన్ని సబ్బులను చూచి, చాలా మంది పొరపడుచున్నారు

*యునైటెడ్ స్టేట్స్ బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్ వారి సర్క్యులర్: "సబ్బులను పరీక్షించుటకు పద్ధతుల సూచనలు"

గోద్రెజ్ వారి శ్రేష్ఠమగు ఇతర వస్తువులు హెయిర్ టానిక్—యూరి కోలన్—షేవింగ్ స్టిక్—గుడ్డల సబ్బు (పొడుము)—సబ్బు ముక్కలు (ఫ్లేక్స్)

ఇతర సుగంధమును కోరువారికి కోకోనట్ నం 2

గోద్రెజ్ సోప్స్ లిమిటెడ్
బొంబాయి కలకత్తా మద్రాసు కాన్పూర్ ఢిల్లీ అహమ్మదాబాదు హైదరాబాదు

పండయ్యసుబుద్ధిగారి కేతకీ ఖారా మసాలా
ట్రేడ్ మార్కు డిజైన్ హెచ్చరిక
ఈక్రింది విధముగా ప్రకటన చేయబడుచున్నది

పండయ్య సుబుద్ధిగారి
(1. రిజిస్టర్డు నెం 189218)

(2 రిజిస్టర్డు నెం 95162)



(3. రిజిస్టర్డు నెం 95161)

LAW ESSCEE & COMPANY
Patent & Trade Mark Attorney 19 Strand Road CALCUTTA

పండయ్య సుబుద్ధిగారి
కేతకీ ఖారా మసాలా

★

పండయ్య సుబుద్ధిగారి కేతకీ ఖారా మసాలా తయారు చేయు వారు మన స్వంతదార్లను అగుకొందాడ లక్ష్మీ నారాయణ సుబుద్ధి సోదరులు ఖరంపురం (గంజాం జిల్లా) ఈ త్రేడ్ మార్కున్న ఫోటోలోచూపిన (చిత్రమును) రిజిస్టర్డు త్రేడ్ మార్కులు కలవారు

సదరు రిజిస్టర్డు త్రేడ్ మార్కులు కేతకీ ఖారా మసాలాకే వాడుకచేయుదురు ఈ త్రేడ్ మార్కులలో నున్న పేరులు 50 సంవత్సరములకు పైబడిన కాలము నుండియు వాడుకలో నున్నవి ఈమార్కులు 1940 సంవత్సరము క్లాస్ 34 31 మరియు 34లో నెం 189218 95162 95161 బద్దులుగా వరుసగా రిజిస్ట్రీ కాబడియున్నవి కావున సదరుమార్కులు అనుకరణలు గాని అమూరూప వ్రతికల్పనలు గాని ప్రకారాంతరములు గాని చేయువారు సదరు స్వంతదార్ల హక్కులకు భంగం కలుగజేసినవారగుటవల్ల అట్టివారు సద్దతుల ప్రకారం శిక్షకు లోనగు

LAW ESSCEE & COMPANY
Patent & Trade Mark Attorney 19 Strand Road CALCUTTA

కోట్లకొలది జనుల బాధ నివారిణి

రేడియో

శుక్రవారం ఫిబ్రవరి, 13 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మద్రాసు (బి) వరె 1-30 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా॥ 5-30 రామనరశు సుబ్బారావు వీణ 5-50 బెల్లారి శరభడు గ్లాంబ (గాత్రం) 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం, సంగీతశకలం 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 విద్యాచిత్రములు రచన వి శివరామారావు 7 45 పంచవర్ష ప్రణాళిక జేయసంపద విశేషపథకము 8 అపురూపకీర్తనలు నిలయ విద్వాంసుడు 8-15 రాగం, తల్లవి నేక్ ఆనందపాలో జాదస్వరం 9 ఆంగ్లమున వార్తలు వాద్యబృందం

మద్రాసు (ఎ)

ఉ॥ 7 వ్యాకరణం 7-15 తమిళమున వార్తలు 7-30 కవితలు శ్రీనివాసన్ 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 మహిళామండలి 1 30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 గీతమాలిక (రి) 2 తమిళమున వార్తలు 2 10 మద్రాసు (బి) వరె 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4-30 పాశ్చాత్య సంగీతము (రి)

సా॥ 5-30 ఎస్ శ్రీ వత్సల 5-45 ముఖవీణ : నిలయ విద్వాంసుడు, 6 ఆంగ్లమున వార్తలు 6-5 స్థానిక ప్రకటనలు వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున వార్తలు) 6 15 పెంచైవాద్యం (రి) 7 హరికథ కృష్ణప్ప : బుర్రకథ, 7 30 రాష్ట్రాభివృద్ధి కార్యక్రమగళు (కన్నడప్రసంగం) 7 45 మద్రాసు (ఎ) వరె 9 30 శ్రీ మల్లికార్జునరావు 9 45 శాస్త్రీయ సంగీతం (రి),

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-10 టి జి పద్మనాభన్ : 7 45 కుమార్ పిస్సే ఖయాల్, అనిత పంచాక్ 8 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8 30 మంజూర్ అహమ్మద్ ఖాన్ దాద్రా, ఘజల్, 8-15 శ్రీకృష్ణన్ సితార్, 8-55 కుమార్ పిస్సే ఖయాల్ జేకర్

మ॥ 12 30 గీత్ సంగ్రహ్ (రి) 12-50 మరాటీలో వార్తలు 1-0 పాటీ సంగీత్ (రి) 1-10 శాస్త్రీయ సంగీతం (రి) 1-50 తెలుగున వార్తలు

సా॥ 5 30 మరాటీలో కార్యక్రమం 6-0 శ్రీకృష్ణన్ సితార్ 6-10 స్థానిక ప్రకటనలు 6-15 గ్రామసీమ బాలజాగమ్మ బుర్రకథ 7-0 తెలుగున వార్తలు 7 15 మస్తార్ అహ్మద్ ఖాన్ ఘజల్ 7 25 కుమార్ పిస్సే ఖయాల్ గోరక్ కళ్యాణ్ 7-45 కన్నడమున వార్తలు 8-0 ఉర్దూలో వార్తలు 8 15 విశ్వవిద్యాలయాల కార్యక్రమం (ఆంగ్లం) 8 30 మీరుబోరిన పాటలు (రి) 9-0 ఆంగ్లమున వార్తలు 9 15 తుళువ మనసు (నాటిక) ఘటి అంజనేయశర్మ 9 45 టి జి పద్మనాభన్ (గాత్రం)

* * *

శనివారం ఫిబ్రవరి 14వ తేదీ

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వార్తలు 7 15 మద్రాసు (బి) వరె 8-0 ఆంగ్లమున వార్తలు 1 0 మద్రాసు (బి) వరె 1 30 మద్రాసు (ఎ) వరె 1 40 హిందీలో వార్తలు 1 50 తెలుగున వార్తలు 4-0 వనితావాణి.

సా॥ 5 30 గాత్ర సంగీతం నిలయ విద్వాంసుడు 5-50 కోట రామకృష్ణయ్య వయొలిన్ 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణం 6-15 శ్రోతల ఉత్తరాలు 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం శివరాత్రి (రూపకం) రచన వి శివరామారావు 7-30 కల్పలతి (రి) శ్రోతలు కోరిన పాటలు 8 30 కోట రామకృష్ణయ్య వయొలిన్ 9 0 ఆంగ్లమున వార్తలు 9 16 రాగప్రస్తారం వేణువు 9-30 గీతమంజరి (రి) 9-45 శాస్త్రీయసంగీతం వి వి శ్రీనివాస్ వయొలిన్ హుసేన్ అలీఖాన్ వీణ

మద్రాసు (ఎ)

ఉ॥7-0 వ్యాకరణం 7-15 తమిళమున వార్తలు 7 30 కె యస్ రాజంఅయ్యంగార్ 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 1 మహిళామండలి, 1 30 గీతమంజరి (రి), 1 40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (రి) 2 తమిళమున వార్తలు 2-10 మద్రాసు (బి) వరె 2-15 జానకి బాలసుబ్రహ్మణ్యం (గాత్రం), 2 45 గానమంజరి (రి), 4 మద్రాసు (బి) వరె

సా॥ 5 30 ఎస్ పశుపతిఅయ్యర్ వీణ, 6 ఆంగ్లమున వార్తలు, 6 5 స్థానిక ప్రకటనలు వాతావరణం, వాణిజ్య వార్తలు, 6-15 ప్రేమా దొరస్వామి, 7 తంజావూరు పి కృష్ణమూర్తి వీణ (రి) 7 15 తమిళమున వార్తలు, 7-30 ఇలక్కియమరచుగళు (తమిళ ప్రసంగం), 7 45 జంత సమ్మేళనం 8 పంధ్యాగానం (రి) 8 15 ఎస్ బాలసుబ్రహ్మణ్యం (గాత్రం), 9 ఆంగ్లమున వార్తలు 9-15 పెరిటోరియల్ ఆర్మీ (ఆంగ్ల ప్రసంగం), 9 30 మద్రాసు (బి) వరె 9 45 గోటువాద్యం నిలయ విద్వాంసుడు, 10 పాశ్చాత్య సంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు, 7-15 ఉదయగానము (రి) 7 30 బాలానందం, 8 మద్రాసు (ఎ) వరె

మ॥ 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 గీతమాలిక 1 50 తెలుగున వార్తలు, 2 వీణ నిలయ విద్వాంసుడు, 2-15 పిల్లల కార్యక్రమం (తమిళం), 4 పిల్లల కార్యక్రమం (ఆంగ్లం) 4 30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె, 6-15 జాదస్వరం (రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, శివరాత్రి నాటిక రచన: వి శివరామారావు, 7-30 సాహిత్య సాంప్రదాయాలు (ప్రసంగం) ఎస్ రామకృష్ణశాస్త్రి 7-45 మద్రాసు (ఎ) వరె, 8 వక్రాంతి (తమిళ రూపకం), 8-15 మద్రాసు (ఎ) వరె, 9-30 రాధ, జయలక్ష్మి (రి), 9-45 సంగీతం, వి వి శ్రీనివాస్ వయొలిన్ హుసేన్ అలీఖాన్ వీణ

హైదరాబాద్

ఉ॥ 7 0 తెలుగున వార్తలు, 7-15 శాస్త్రీయ సంగీతము 7-40 మంగళ శివానాథ్, 8 0 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు 8-30 కైలాస జాఫ్ గీత్ ; 8 45 జకీర్ అలీ దాద్రా ఘజల్, నిజత్ బేగం మరాఠీ బిల్వల్,

మ॥ 12 30 రాగ్దారి (రి), 12 50 మరాటీలో వార్తలు 1-0 బేగమ్ అక్తర్ (రి), 1 10 సంగీత సుధ, 1-50 తెలుగున వార్తలు,

సా॥ 5-30 కన్నడమున కార్యక్రమం, 6 0 జకీర్ అలీ ఘజల్, 6 10 స్థానిక ప్రకటనలు, 6 15 గ్రామసీమ అంబరీషా భాగ్యవాసు (నాటకం), 7 0 తెలుగున వార్తలు 7-15 శాస్త్రీయ సంగీతము, 7-45 కన్నడమున వార్తలు 8-0 ఉర్దూలో వార్తలు 8 15 ప్రసంగం, 8-30 జేవన్ బేగమ్ ఖయాల్ యమన్, 8-45 జకీర్ అలీ దాద్రా, ఘజల్, 9 15 కైలాసజాఫ్ గీత్, 9 30 జేవన్ బేగమ్ ఠుమ్రీ, ఘజల్, 9 45 శాస్త్రీయ సంగీతము వి వి శ్రీనివాస్ వయొలిన్ హుసేన్ అలీఖాన్ వీణ

క్రీడారంగం

వెస్టిండీస్ 2వ టెస్ట్ ఆటలో ఇండియా మొదటిఇన్నింగ్స్ 253

బౌలింగ్‌లో వాలెంటీన్ నైపుణ్యం

బ్రిడ్జ్‌టౌన్, ఫిబ్రవరి 10 ఇండియా-వెస్టిండీస్ క్రికెట్ ఆటలో నిన్న 2 వికెట్లకు 155 పరుగులు చేయగలిగిన ఇండియా ఈ వేళ మరి 98 పరుగులకే తమవి వికెట్లన్నీ టపీ కోల్పోయింది వెస్టిండీస్ బౌలర్ వాలెంటీన్ 58 పరుగుల నిష్టానికి 4 వికెట్లను తీసుకున్నాడు వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్సును ప్రారంభించి ఆటముగింపు వేళకు 8 వికెట్లనష్టానికి 91 పరుగులు చేసింది ఇందులో ఫడ్కర్ 2 వికెట్లను తీసుకున్నాడు

ఈ వేళ ఆటమొదలుఅయిన 15 నిమిషాలకే ఆపే హజారేలు అవుటయినారు ఆపే నిన్నటిస్కోరుకు ఒకటి కలిపి అవుటకాగా, హజారే నిన్నటి స్కోరుకే అవుటయినారు తరవాత ఆడినవారిలో ఉమ్రిగర్ 56 పరుగులు చేశాడు

ఇండియా బౌలర్లలో ఫడ్కర్ ఈ వేళకూడా మంచి సామర్థ్యాన్ని చూపించాడు ప్రముఖ వెస్టిండీస్ బాట్సుమన్ వారికెట్టు అతడు 7 పరుగులకే అవుటు చేసి, పేర్‌దోను ఒక్క పరుగుకూడా ఇవ్వకుండా బౌల్ చేశాడు (ఎల్ బి. డబ్లియు) వినూమన్కడ్ 15 పరుగులకే పిక్స్‌ను బౌల్ చేయటంతో ఇద్దరు వెస్టిండీస్ ప్రముఖులు పడిపోయినారు

వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ 296

ఇండియా మొదటి ఇన్నింగ్స్ రాయ్ 1, ఆపే 64, మంజ్రేకర్ 25, హజారే 68, ఉమ్రిగర్ 56, రమోహండ్ 17, గైక్వాడ్ 0, ఫడ్కర్ 17, తోషీం, గుప్తే (నాట్ అవుట్) 2, మంకడ్ (అవుటుకాలేదు) 0, ఎక్స్‌ట్రాలు 8, మొత్తం 258 వాలెంటీన్ 4 రామధిన్ 3 బింగ్‌లు చెరి రెండు, వారెల్ 1 వికెట్టునూ తీసుకున్నారు.

వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్:

పేరదోం, పాల్ మెయర్ (అవుటు కాలేదు) 37, వారెల్ 7, పిక్స్ 15, గోమెజ్ (అవుటు కాలేదు) 24, ఎస్ ట్రాటల్ 81 మొత్తం 8 వికెట్లకు 91

ఫడ్కర్ 2, మంకడ్ 1 వికెట్‌లను తీసుకున్నారు ఈ వేళ 25 టెస్టులో యూడబల్రోజా

వచ్చే వారం బ్రిటిషు కయాబాలోని బార్బ్రిడ్జ్‌టౌన్‌లో ఇండియా-వెస్టిండీస్‌ల మధ్య 8 వ టెస్టు జరగవలసి వున్నది అయితే అక్కడ వానలు మూలంగా ఆటకూలీలు లేకపోవటాన ట్రినిడాడ్‌లోనే అది జరగవచ్చునని తెలుస్తున్నది

మద్రాసురాష్ట్ర టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్

మద్రాసు, ఫిబ్రవరి 10: ఫిబ్రవరి 19 వ తేదీనుంచి ఇక్కడ పెంట్ మేరీస్ హాల్‌లో 16 వ మద్రాసురాష్ట్ర టేబుల్ టెన్నిస్ పోటీలు జరుగుతవి దరఖాస్తులకు తుదిగడువు ఫిబ్రవరి 16 వివరాలకు సెక్రటరీ, మద్రాస్ స్టేట్ టేబుల్ టెన్నిస్ ఎసోసియేషన్ 67, టి పి కోయిల్ స్ట్రీట్ ట్రిప్లికేన్, మద్రాసు అనే చిరునామాకు వ్రాయాలి

పోటీలలో ఆసియా సింగిల్స్ చాంపియన్ విజయనూహ, ఇతర హాంకాంగ్ ప్రతినిధులు హోలీఫాంగ్, చుంగ్ చిక్ సిక్‌లు, ఇండియా నంబర్ వన్ జయంత్, ప్రముఖ మద్రాసు ప్రతినిధి తిరువెంగడం, కాకరాజ్ (మైసూరు) మొదలైనవారు పాల్గొంటారు

ఇండియా-హాంకాంగ్ పోటీలు

రాష్ట్ర చాంపియన్ షిప్ పోటీలయిన తరవాత ఫిబ్రవరి 22 వ ఎగ్జిబిషన్ ఆటలు, 28 వ ఇండియా-హాంకాంగ్ టెన్నిస్ పోటీలు జరుగుతవి మొదటి టెస్టు ఫిబ్రవరి 14 వ కలకత్తాలో, రెండవది 21 వ బెంగుళూరులోనూ, 8 వది 28 వ మద్రాసులోనూ, 4 వది 26 వ హైదరాబాద్‌లోనూ, 5 వది మార్చి 1 వ బొంబాయిలోను జరుగుతవి

హంగేరీ ఫుట్‌బాల్ జట్టు పర్యటన

కలకత్తా ఫిబ్రవరి 9 జూన్‌లో ప్రసిద్ధికెక్కిన హంగేరియన్ ఒలింపిక్ ఫుట్‌బాల్ జట్టు, ఇటలీ సోవియట్ రష్యాల ఫుట్‌బాల్ జట్లు ఇండియాలో ప్రదర్శన ఆటలుఆడుతవి 1954 ఫిబ్రవరిలో కలకత్తాలోజరిగే అఖిలప్రాచ్య విద్యార్థి ఆటల పోటీలకు నిధులను సేకరించే నిమిత్తం ఈ జట్లు ఈ ప్రదర్శనలను కలకత్తా, బొంబాయి, బెంగుళూరు, ఢిల్లీలలో ఇస్తున్నవి

ఫిబ్రవరి చివరలోనూ, మార్చినెలలోనూ జపాన్ బాక్సింగ్ నిపుణులు 6 గురు ఇండియాలో పర్యటనచేస్తారు

ఆలూరు బాడ్మింటన్ పోటీలు

ఆలూరు, ఫిబ్రవరి 10 ఇక్కడ ఈనెల 14వ తేదీ మొదలు 17వ తేదివరకూ సూర్యం ఎల్లప్ప మెమోరియల్ బాడ్మింటన్ టూర్నమెంట్సు జరుగుతవి సింగిల్స్ డబుల్స్ పోటీలకు కలిపి మొత్తం 24 జట్లు ఉరవకొండ ఎమ్మిగనూరు, వజ్రకరూరు, కొనకొండ్ల కరుగుప్ప, కర్నూలు, గుంతకల్లు, బళ్లారి, ఆదవాని, ఆలూరుల నుండి ఇందులో పోటీ చేస్తున్నవి (స్వ వి)

తాడేపల్లిగూడెం బోర్డు హైస్కూలు పోటీలు

తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 10 మొన్న ఇక్కడ జరిగిన బోర్డు హైస్కూలు వార్షికలుల పోటీలు జరిగినవి

వివిధ పోటీలలోనూ గెలిచినవారు సీనియర్ల బాడ్మింటన్- 6 ఫారం 'బి' సెక్షన్, వాలీబాల్ 6 'సి' చెడుగుడు 6 బి, ఇంటర్మీడియెట్ వాలీబాల్ 5 ఎ, బాడ్మింటన్ 5 బి, చెడుగుడు 3 బి, పి బాక్ తాతయ్య 100 మీటర్లు, హైజంప్, లాంగ్ జంప్, పుట్‌పుట్‌లలో మొదటివాడుగా వచ్చి సీనియర్స్ చాంపియన్ గౌరవం పొందాడు ఇంటర్మీడియేట్లలో ఎస్ రామారావు, జూనియర్లలో 100 మీటర్లు, లాంగ్ జంప్‌లలో మొదటవచ్చిన డి కె కృష్ణమూర్తి చాంపియన్‌లు అయినారు బాలికల సీనియర్ పోటీలలో పి హెచ్ జానకలక్ష్మి జూనియర్లలో కర్రిలక్ష్మి స్కూలు చాంపియన్‌లుగా వచ్చారు (స్వ వి)

మద్రాసు, కొన్నిలకు కర్నాటక ఆభ్యర్థులు

హుబ్లీ, ఫిబ్రవరి 9: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలుకు జరగనున్న ఉప ఎన్నికలలో, మద్రాసు రాష్ట్రంలోని కర్నాటకప్రాంతం తరఫున యు సి సుబ్రహ్మణ్య భట్ గారి వి (దక్షిణ కన్నడజిల్లా) గాని మురిస్వామి హుడెడ్ పాటిల్ (బళ్లారిజిల్లా) గారినిగాని కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా నిలపాలని కర్నాటక రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల కమిటీ మద్రాసు కాపనపభ కాంగ్రెసుపార్టీ వారికుపదేశించింది

జగ్గయ్యపేట సోషల్ క్లబ్బు

నూత్న భవనమునకు ప్రారంభోత్సవం

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 9: ఈ గ్రామంలోని శ్రీ రాజా రంగారాయ సోషల్ క్లబ్బు ఆవరణలో, మువగాల పరగణా గోపాలపురం వాస్తవ్యులు కొల్లు పాపయ్య చౌదరిగారి విరాళముతో నిర్మింపబడిన భవనమునకు నిన్న పాయంత్రం, డిప్యూటీ కలెక్టరు మెండు వరయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు క్లబ్బు ఆవరణలో అల్పాహార విందు అనంతరం విజయవాడ పబ్లిక్ రిజిస్ట్రార్ జనుమంతుని భుజంగరావుగారి అధ్యక్షతన బహిరంగసభజరిగినది పల్లాల్ దక్షవర్తుల జగన్నాథ తిరువెంగళాచార్యులుగారు ప్రార్థనతో సభ ప్రారంభమైంది క్లబ్బు చరిత్ర మాయ కార్యదర్శి చిల్లకంటి పూర్ణచంద్రరావుగారు క్లబ్బుచరిత్రను వివరిస్తూ, 1931 లో పంచాయితీబోర్డు వారిపద్దతి 99 సంవత్సరాల శాశ్వతకాలంకు, క్లబ్బు స్థలం సంపాదించబడినదని, మువగాల జమీందారుగారి సహాయముతో బిడారు వేల రూపాయల ఖర్చుపెట్టి క్లబ్బుభవనం నిర్మింపబడినదని, 1940 లో స్థానిక ఎల్ ఎఫ్ ఆసుపత్రి డాక్టరు కత్తు సర్వజ్ఞారాయణగారు ప్రెసిడెంటుగా ఉండి, వాటాకొలదాల్లారా చందాల ద్వారా డబ్బు సేకరించి, ప్రస్తుత భవనాలకు ఉత్తరంగా ఉన్న డాబాను "స్వామిజాక్ లైబ్రరీ" అనిపేరుతో కట్టించారని, అతిరథశాఖ కొండ్రు వరవయ్యశాయుడుగారి హయాములో ముఖ్యులైనా ప్రభృతుల సహాయముతో డాబాచుట్టూ పెంకటివపారా తీయించబడినదని తెలియజేశారు

కొల్లుపాపయ్యగారి విరాళంతో ప్రస్తుతం కట్టిన భవనంలో ఐదుగదులున్నవి తూర్పుగదులు అద్దెకుయిచ్చిన 75 రూ ల ఆదాయం వస్తుంది గంటెలరాయణరావుగారు క్లబ్బు భవనము పెంకటి వపార తీయించి డాబా వేయిస్తామని, కొనకంచి వాస్తవ్యులు బల్లపోతురామదాసుగారు క్లబ్బుకు గడియారం చేయించియిచ్చుటకు, పామర్రు వేణు శర్మ వాగ్దానం చేసినట్లు గూడా సహాయ కార్యదర్శి పూర్ణచంద్రరావుగారు తెలియజేశారు

రిటైర్డు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వి అప్పారావు రమేశచంద్రచౌదరి హైస్కూలు హెడ్మాస్టరు చింతలపాటి బుచ్చివెంకటేశ్వర్లు ధూళిపాళ వెంకటేశ్వర్లు మొదలగువారు ఉపన్యసించారు కొల్లుపాపయ్యగారి చిత్రపటాన్ని మెండు వర్సయ్యగారు, క్లబ్బు ప్రెసిడెంటు పిళ్ళారిశెట్టి లక్ష్మణరావుగారి చిత్రపటాన్ని భుజంగరావుగారు ఆవిష్కరించారు

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 11:

బంగారు-వెండి వేటిమధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో సహా తు 60-8-0
పెట్లాబంగారు తులం రు. 91-8-0
నూన బంగారు రు 90-0-0
పీనువెండి తులం100 కి రెడి 168 8 0
వెండి తులం 1-8 రు 1-11-

బంగారం

500 పౌనులు గల కాయిన ఒకటికి తిరుపత్తూరు రు 325-0-0
నీలం లోటస్ పౌన్ బ్రాండ్ 87½ పౌ రు 34-8-9

వంట దార

పాలీ } రు. 90 0 9, 90-8 9
ఉయ్యూరు }

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 11:

వెండి(100 తు) 166-1-0
బంగారం (1 తు) 90-4-0
పౌనరీస్ 59-12-0

కలకత్తాధరలు: 166-2-0, 91 4-0, పౌనరీస్ 61-4-0.

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా అయ్యగారి వెంకటేశం)

హైద్రాబాద్, ఫిబ్రవరి 11:

బంగారం తు 1-8	106-4-0
వెండి 100 తు	198-0-0
పసుపుపల్లా	50-65-0-0
పెసలు	64-0-0-71-5-0
కందులు	41-0-0, 47-8-0
మినుములు	60-0-0, 65-0-0
బంగాలు	51-1-0-51 8 0
ఉలవలు	29-0-0-30-0-0
కందిపప్పు పెద్దది	60 68
కందిపప్పు చిన్నది	56-0-0-57-0 0
పెసరపప్పు	94-95 0-0
మినప పప్పు	95-96
శెనగపప్పు	96-98 0 0
అముదాలు	65-0-0-68-0-0
చింతపండు	65-0-0-85-0-0
మిర్చి	55-0-0-105 0-0
కసుమలు	49-58-0-0
ధనియాలు	7-0-0-9 0-0
ఆవాలు	10-8-0-11-0-0
ఉల్లిగడ్డలు	18-0-0-17-0-0
నువ్వులు	80 0-0-90



Edited, Printed & Published by S. Sambha Prasad at the Andhra Patrika Press, No. 1, Thambu Chetty Street, Madras.